www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 10 మే 2024 | 12 పేజీలు

తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

జిల్లాపై కేంద్రీకరణ

- తుది ప్రయత్నాల్లో అధినేతలు
- నేడు పిఠాపురంలో పవన్ రోడ్ షో
- రేపు సిఎం జగన్ ఎన్నికల సభ

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ప్రచారం తుది అంకంలో నేతలంతా జిల్లాపై కేంద్రీకరించారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా చివరి రెండు రోజులు ప్రచారం చేయడానికి పిఠాపురం, కాకినాడ ప్రాంతాల్లో పర్యటనకు వస్తున్నారు. ఈనెల 11న ప్రచారానికి గడువు ముగిసే రోజున సిఎం జగన్ పిఠాపురంలో భారీ బహిరంగ సభలో పాల్గొనున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇక్కడ నుంచి పోటీలో ఉన్నారు. దీంతో ఎలాగైనా జనసేనానిని ఓడించి పిఠాపురాన్ని కైవసం చేసుకోవాలని వైసిపి భావిస్తోంది.

ఇటీవల జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సిద్ధం బస్సు యాత్ర కాకినాడ రూరల్ పిఠాపురం మీదుగా తుని వెళ్లింది. అయితే కాకినాడ రూరల్‌లో మాత్రమే ఎన్నికల బహిరంగ సభ నిర్వహించారు. అదే రోజు పిఠాపురంలో కూడా సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేసినప్పటికీ ఎన్నికల కమిషన్ నిబంధనలు వలన కుదరలేదు. దాంతో బస్సుయాత్ర మౌనంగానే సాగించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో చివరి రోజయితే బహిరంగ సభకు స్పందన బాగుంటుందనే ఉద్దేశంతో 11నాటికి వాయిదా వేశారు. దాంతో చివరి రోజు జగన్ ఎలాంటి ప్రకటన చేస్తారో, ఓటర్లను ఆకట్టుకునేందుకు ఏ విధమైన హామీలు ఇస్తారో,

కాపులను ప్రసన్నం చేసుకునేందుకు ఏ విధమైన హామీ ఇవ్వబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. ఆఖరి రోజు ప్రచారంలో పాల్గొనేందుకు ఇక్కడకు వస్తుండడంతో ఈ ప్రభావం జిల్లా వ్యాప్తంగా కూడా ఉంటుందని వైఎస్‌ఆర్‌సిపి నేతలు ఆశిస్తున్నారు.

జనసేన కూడా అదే రీతిలో....

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా ఈ జిల్లా నుంచి బరిలోకి దిగుతుండడంతో చాలాకాలంగా పిఠాపురం నుంచి ఆయన కార్యకలాపాలు సాగిస్తున్నారు. పిఠాపురం కేంద్రంగానే ఆయన రోజూ రాకపోకలు సాగిస్తున్నారని చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో చివరి రెండు రోజుల ప్రచారంలో పిఠాపురాన్ని ఆయన దష్టిలో పెట్టుకున్నారు. 10న శుక్రవారం ఇక్కడ రోడ్డు షో తో పాటు మూడు, నాలుగు చోట్ల నిర్వహించనున్న సభల్లో పాల్గొనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీంతో పెద్ద ఎత్తున జనసైనికుల్ని, టిడిపి కార్యకర్తలను సమీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే అధికారులు అనుమతులు ఇచ్చేందుకు మొదట్లో కొంత తటపటాయించారు. ముఖ్యమంత్రి జగన్‌కు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి ఒకేరోజు ప్రచారం చేసుకునేందుకు అనుమతి లేదని నిరాకరించారు. అయితే చివరకు జగన్ తన టూర్ ను మరో రోజుకు వాయిదా వేసుకోవడంతో శుక్రవారం పవన్ కళ్యాణ్‌కి

అనుమతించారు. దీంతో ఆయన అదే రోజున నియోజకవర్గంలో విస్తతంగా పర్యటించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. పిఠాపురం, గొల్లప్రోలు,యు.కొత్తపల్లి మండలాల్లో రోడ్ షో సాగేలా పార్టీ నాయకులు రూట్ మ్యాప్ ను ఖరారు చేశారు. తనను గెలిపించాలని ఓటర్లను చివరి రోజు ఆయన కోరబోతుండడంతో ఎలాంటి హామీలు ఇస్తారు. నియోజకవర్గ ఓటర్లకు చేరువయ్యేందుకు పవన్ ఏ విధంగా వ్యవహరిస్తారన్నది కీలకంగా మారింది.

ఇప్పటికే చేబ్రోలు, ఉప్పాడలలో రెండు బహిరంగ సభలను నిర్వహించారు.తుదిలో జరుగుతున్న కార్యక్రమం కాబట్టి ఆయన ఏ రీతిలో ఓటర్లలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. అలాగే చివరి రోజు శనివారం పవన్ కళ్యాణ్ తన ప్రచారాన్ని కాకినాడ సిటీ నియోజకవర్గంలో నిర్వహించనున్నారు. 2019 ఎన్నికల్లో ఆయన చివరి బహిరంగ సభను కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేశారు.అప్పట్లో కన్నబాబుపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఈసారి తాను ఆఖరి బహిరంగ సభను కాకినాడ సిటీ నియోజకవర్గంలో 2లో..

పోలింగ్‌కు పూర్తి స్థాయిలో సన్నద్ధత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయని, ఈ నేపథ్యంలో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లూ చేశామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వెలగపూడి నుంచి కలెక్టర్లు, ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ మాధవీలత, ఎస్‌పి పి.జగదీష్, డిఆర్‌ఒ జి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాల సంసిద్ధత, ఓటర్ల జాబితా, ఓటర్ స్లిప్స్ పంపిణీ, ఇవిఎం యూనిట్స్ నిర్వహణ, పోలింగ్ రోజున పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యామన్నారు. నియోజక వర్గాల పరిధిలో పర్యటించి పోలింగ్ ముందు రోజున, పోలింగ్ రోజున చేపట్టనున్న ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులకు దిశా నిర్దేశనం చేశామన్నారు. మే 11న పోలింగ్ సిబ్బందికి 3వ ర్యాండమైజేషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. 375 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ రోజును దష్టిలో పెట్టుకొని 72 గంటల ముందు నిర్వహించాల్సిన ఏర్పాట్ల విషయంలో పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యామన్నారు. ఎస్‌పి పి.జగదీష్ మాట్లాడుతూ, పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లపై ఎన్నికల పరిశీలకులతో సూక్ష్మ స్థాయి ప్రణాళికపై చర్చించామన్నారు. అందుకు అనుగుణంగా కార్యచరణ సిద్ధం చేశామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

'తూర్పు'లో 30 మోడల్ పోలింగ్ కేంద్రాలు

వార్త 12లో...

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసు

నేడు పవన్‌కల్యాణ్ రోడ్ షో

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి, పిఠాపురం

నేడు నియోజకవర్గంలో జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ రోడ్ షో నిర్వహించనున్నారని, దీన్ని జయప్రదం చేయాలని సురక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం సురక్ష ప్యాలస్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం పవన్ కళ్యాణ్ నియోజవర్గంలో పర్యటన సాగనుందన్నారు. ఈ కార్యక్రమానికి జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. యు.కొత్తపల్లి మండ లంలో సాయంత్రం నాలుగు గంటల నుంచి ప్రారంభమై రాత్రి 10 గంటల వరకు జరుగుతుందన్నారు. చేబ్రోలు నుంచి రోడ్డు షో ప్రారంభమై మల్లవరం మీదగా కొత్తపల్లి మండలం కోనపాపపేట చేరుకుంటుంది 2లో..

కార్టూ'నిజం'

ట్రైనీ ఐపిఎస్‌లతో కలెక్టర్ కె.మాధవీలత

ట్రైనీ ఐపిఎస్‌లకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

సార్వత్రిక ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అవ్వడం ఒక మంచి అవకాశం అని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత ట్రైనీ ఐపిఎస్‌లకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో శిక్షణ నిమిత్తం జిల్లాకు కేటాయించన ట్రైనీ ఐపిఎస్‌లు కలెక్టర్‌ను ఎస్‌పి పి.జగదీష్ సమక్షంలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకమన్నారు. ఎన్నికల్లో కీలకమైన బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు జిల్లా ఎన్నికల యంత్రాంగం, పోలీసు బందోబస్తు మధ్య సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు కచ్చితంగా పాటించడం ముఖ్యం అన్నారు. పోలీసు భద్రత యంత్రాంగ వ్యవస్థ నిర్వర్తించాల్సిన ఎన్నికల విధి విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి పి.జగదీష్ మాట్లాడుతూ వీరిని వివిధ నియోజకవర్గాల్లో ఎన్నికల విధుల నిర్వహణలో భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు.

దళితులకు అండగా నిలుస్తాం

ప్రజాశక్తి-రామచంద్రపురం

దళితులకు అండగా నిలుస్తానని కూటమి బలపరిచిన అమలాపురం ఎంపీ టిడిపి అభ్యర్థి హరీష్ మాధుర్ అన్నారు. గురువారం ద్రాక్షారామంలో దళితుల భారీ బహిరంగ సభలో కూటమి బలపరిచిన రామచంద్రపురం నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్, చిన అమలాపురం ఎంపీ టిడిపి అభ్యర్థి హరీష్ మాధుర్ పాల్గొన్నారు. సుభాష్ మాట్లాడుతూ తనపై లేనిపోని ఆరోపణలను చేసినవారు తన సవాలను స్వీకరించారు. నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు. తాను మంచి వాడిని కాదని అనిపిస్తే ఓటు వేయొద్దని మీకు తెలిసిన వారందరినీ అడిగి ఓటు వేయాలని అన్నారు. అమలాపురం ఏరియాలో దళితులకు ఎన్నో సహాయ సహకారాలు అందజేశానని అన్నారు. వైసిపిలో అంతా దళితులకు ద్రోహం చేసిన నాయకులే ఉన్నారని తాను తప్పు చేశానని తెలిస్తే గెలిచిన రాజీనామా చేస్తాననివివరించారు. దళితులంటే యాచించే వారు కాదని శాసించే వారిని అన్నారు. సుమారు పదివేల మంది ఈ బహిరంగ సభకు హాజరయ్యారు. పలువురు దళిత ప్రజాప్రతినిధులు సర్పంచులు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రవ్వ భూషణం, తరపట్ల ఆనందరావు, ఈరెళ్ళ రాజు, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న హరీష్, సుభాష్

ఫార్మాట్ సి-7

(రాజకీయ పార్టీలు వార్తా పత్రికలు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు మరియు పార్టీ వెబ్‌సైట్లలో ప్రచురించుట కొరకు)

పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం, అభ్యర్థులుగా ఎంపిక చేయబడిన వారు, అటువంటి ఎంపికకు గల కారణాలతో పాటు, నేర పూర్వగాములు లేని ఇతర వ్యక్తులను అభ్యర్థులుగా ఎందుకు ఎంపిక చేయలేరు.

ధిక్కార పిటిషన్ (సి), 2011 లోని డబ్ల్యుపి (సి) నం. 536లో 2018 నాటి నం॥ 2192లో గౌరవనీయమైన సుప్రీంకోర్టు 13-2-2020 నాటి ఉత్తర్వును అనుసరించి జారీ చేసిన కమీషన్ ఆదేశాల ప్రకారం

రాజకీయ పార్టీ పేరు : **యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ**
ఎన్నికల పేరు : **ఆంధ్రప్రదేశ్ శాసనసభ**
రాష్ట్రం పేరు : **ఆంధ్రప్రదేశ్**
1) నియోజకవర్గం : **47 కొత్తపేట నియోజకవర్గం**
2) అభ్యర్థి యొక్క పేరు : **జగ్గిరెడ్డి చిర్ల**

Sl. No.			
1.	నేర పూర్వగాములు		
	a.	నేరాల స్వభావం	1. పోలీసు చట్టంలోని సెక్షన్ 143, 341, 290, 188, 109 r/w 149 I.P.C మరియు సెక్షన్ 32
	b.	కేసు సంఖ్య	1. రావులపాలెం పోలీస్ స్టేషన్ నందు ఎఫ్.ఐ.ఆర్. నంబర్ 222/2018
			2. రావులపాలెం పోలీస్ స్టేషన్ నందు ఎఫ్.ఐ.ఆర్. నంబర్ 135/2018
	c.	కోర్టు పేరు	1. జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, కొత్తపేట
			2. జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, కొత్తపేట
	d.	అభియోగాలు మోపబడ్డాయా లేదా అవును / కాదు	అవును
	e.	నేరారోపణ తేదీ ఏదైనా ఉంటే	లేదు
	f.	శిక్ష అనుభవించిన వివరాలు ఏదైనా ఉంటే	లేదు
	g.	ఏదైనా ఇతర సమాచారం ఇవ్వవలసి ఉన్నదా	లేదు
2.	అభ్యర్థి ఎంపికకు గల కారణాలు కేవలం ఎన్నికల్లో గెలవడం మాత్రమే కాదు, సదరు అభ్యర్థి యొక్క అర్హతలు, విజయాలు మరియు మెరిట్‌కు సంబంధించినవిగా సూచించబడతాయి (100 పదాలకు మించకూడదు)		ఈ నియోజకవర్గంలో అభ్యర్థి కొన్ని విశేషమైన పనులు సేవలు చేసి ఉన్నారు. అది సామాన్య ప్రజలలో అత్యంత ప్రజాదరణ పొందింది. అభ్యర్థి ప్రజా సేవలో ప్రసిద్ధి చెందినాడు, ప్రఖ్యాతి గన్నవాడు మరియు మంచి ప్రజాదరణ పొందినాడు. మరియు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాడు. ఆయన అభివృద్ధే ధ్యేయంగా ఉన్న యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఆయనను ఈ స్థానం నుంచి పోటీకి దింపాలని నిర్ణయించింది
3.	నేరపూరిత పూర్వాపరాలు లేని ఇతర వ్యక్తులను అభ్యర్థిగా ఎందుకు ఎంపిక చేయలేకపోవడానికి కారణాలు (100 పదాలకు మించకూడదు)		సంబంధిత పార్టీ నిర్వహించిన సర్వేలో అభ్యర్థి తన ప్రత్యర్థి అభ్యర్థులందరి కంటే స్పష్టంగా ముందున్నాడు. అభ్యర్థిపై కేసులు హేయమైన స్వభావం మరియు అభ్యర్థి ప్రతిష్టను దెబ్బతీసేందుకు నమోదు చేయబడ్డాయి, కలిగి ఉండలేదు.

సంతకం
లేళ్ళ అప్పిరెడ్డి
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ

యాదవుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-దేవరపల్లి

గోపాలపురం నియోజకవర్గ యాదవుల ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించార. ఈ కార్యక్రమంలో గోపాలపురం వైసిపి అసెంబ్లీ అభ్యర్థిని తానేటి వనిత, రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి గూడూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు. దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో ఆర్ కన్వెన్షన్ ప్రాంగణంలో నియోజకవర్గ యాదవ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ బిసిల సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కార్పొరేషన్లను ఏర్పాటుచేసి వారి సంక్షేమానికి అభివద్ధికి కషి చేసిందన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాపీ కొట్టి సూపర్ సిక్స్ పథకాలుగా మార్చి ప్రజలను ఏమార్చే విధంగా ఎప్పటి లాగానే చంద్రబాబు అధికారం కోసం అబద్ధపు హామీలు ఇస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు కూటమిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అసత్య ప్రచారాలతో లేనిపోని భయాన్ని చంద్రబాబు సష్టిస్తున్నారని అన్నారు.న చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు మరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు

కార్యక్రమంలో మాట్లాడుతున్న తానేటి వనిత

గర్భిణులకు ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

వేసవి ఉష్ణోగ్రతలు నేపథ్యంలో గర్భిణులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వైద్యాధికారులు ఎ.ఇంద్రావతి, జివి.గీతాంజలి అవగాహన కల్పించారు. ముక్కామల పిహెచ్‌సి లో పిఎం సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం వైద్యాధికారులు 26 మందికి గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆస్పత్రిలో ప్రసవాల ప్రాముఖ్యత, ప్రభుత్వం ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించారు. అనంతరం ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ వారు సమకూర్చిన మల్టి విటమిన్ సిరప్స్, ఐఎఫ్ఎ సిరప్, పండ్లు, ఫ్రూటీ, మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధా నరసింహం, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, ఎఎన్ఎమ్ లు, అశావర్కర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కామల పిహెచ్‌సి వద్ద గర్భిణులకుపౌష్టికాహారం అందిస్తున్న వైద్యాధికారులు

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం బండారులంక పంచాయతీ పరిధిలోని దుమ్ముగూడెం గ్రామానికి చెందిన మంద ఏడుకొండలు తాటాకు ఇల్లు గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఆ కుటుంబ సభ్యులు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. సమాచారం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థి పరమట శ్యామ్ కుమార్ తన ప్రచారాన్ని తాత్కాలికంగా వాయిదా వేసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి తన వంతు సాయంగా కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న స్వతంత్ర అభ్యర్థి శ్యామ్‌కుమార్

9 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో 9 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ ఎన్.బుజ్జి గురువారం తెలిపారు. చాగల్లు-3 సచివాలయం నుంచి ఒకరు, చంద్రవరం సచివాలయం నుంచి 4 వాలంటీర్లు,. బ్రాహ్మణ గూడెం సచివాలయం నుంచి ఒకరు, చాగల్లు-3 సచివాలయం నుంచి ఒకరు, చంద్రవరం సచివాలయం నుంచి ఇద్దరు వాలంటీర్లు రాజీనామా చేశారన్నారు. వాలంటీర్లు వారి వ్యక్తిగత కారణముల రీత్యా రాజీనామా చేశారని ఎంపిడిఒ ఈ సందర్భంగా తెలిపారు.

జిల్లాపై కేంద్రీకరణ

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసుకున్నారు. దింతో ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై తీవ్రమైన వ్యాఖ్యలు చేసే అవకాశం కనిపిస్తుంది. ద్వారంపూడిని ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవనివ్వబోనని గతంలోనే శపథం చేసి ఉన్నారు.దింతో ఇప్పుడు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఎలా ఉంటాయి. ఏవిధంగా ఘాటైన విమర్శలు చేయబోతున్నారనేది కీలకంగా మారింది. కాకినాడ చుట్టుపక్కల నియోజకవర్గాలపై కూడా పవన్ ప్రచారం ప్రభావితం చేయబోతుందని కూటమి పార్టీలు భావిస్తున్నాయి. చంద్రబాబు కూడా ఇప్పటికే జిల్లాలో పలుమార్లు పర్యటించారు. కాకినాడ, పెద్దాపురం తదితరచోట్ల సభలు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటికే నాయకులు పలుమార్లు జిల్లాకు వచ్చారు. ఈ నేపథ్యంలో చివరి దశలో చేస్తున్న పర్యటన తరుణంలో ప్రభావం ఉంటుందని అభిప్రాయం ఉంది. ఒకవైపు ప్రలోభాలతో పాటు రెండోవైపు ప్రచారాన్ని కూడా చివరి దశలో హోరెత్తించాలని అధినేతలిద్దరూ ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో జిల్లా రాజకీయాలపై వీటి ప్రభావం ఉంటుందని అభిప్రాయం వినిపిస్తుంది.

నేడు పవన్ కళ్యాణ్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అని తెలిపారు. అక్కడ నుంచి మూలపేట, అమీనాబాద్ జంక్షన్, ఉప్పాడ రింగ్ రోడ్డు, కొత్తపల్లి, వాకతిప్ప, ఎండపల్లి జంక్షన్, కొండేవరం మీదుగా పిఠాపురం చేరుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మారిశెట్టి సత్తిబాబు, మురాలశెట్టి సునీల్, సానా నాగు, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కుమారపురంలో గోకుల్ గ్రాండ్‌లో జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్, ఎన్నికల కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాసు విలేకర్ల సమవేశం నిర్వహించారు. రోడ్‌షో వివరాలను వెల్లడించారు. దీని విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో తోలేటి శిరీషా,పిల్లా శివశంకర్ జ్యోతుల సతీష్,కోలా దుర్గ,వెన్నా జగదీష్,నాగబాబు,చక్రవర్తి లు పాల్గొన్నారు.

గోపాలపురం ఎవరిదో..!

ప్రజాశక్తి - దేవరపల్లి

గోపాలపురం శాసన సభ నియోజకవర్గం తూర్పు గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాలో విస్తరించి ఉంది ఇది రాజమండ్రి లోక్‌సభ నియోజవర్గం పరిధిలోనిది. పశ్చిమ గోదావరి జిల్లా ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా ఏలూరు కేంద్రంగా 1962 సంవత్సరంలో గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎస్సీ రిజర్వుడ్ నియోజవర్గంగా ఏర్పడింది. ఇప్పటివరకు ఈ నియోజకవర్గానికి 13సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఆరు సార్లు, కాంగ్రెస్ పార్టీ నాలుగు సార్లు, ఐఎన్‌డి రెండుసార్లు వైసిపి ఒకసారి విజయం సాధించాయి. ప్రస్తుత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున మద్దిపాటి వెంకట రాజు, వైసిపి నుంచి హోమ్ మంత్రి తానేటి వనిత, కాంగ్రెస్ పార్టీ తరపున సీతానగరం మండలానికి చెందిన సోడదాసి మార్టిన్ లూథర్, ఇతరులు కొంతమంది ఎన్నికల బరిలో ఉన్నారు.

పార్టీలపరంగా చూస్తే మొదట్లో ప్రధాన రాజకీయ పక్షాలైన వైసిపి, టిడిపిలో గ్రూపుల పోరు తారస్థాయికి చేరుకున్నాయి. టికెట్ల సంగతి పక్కన పెడితే ఈ ఎన్నికల్లో అభ్యర్థులకు అసంతృప్తి వర్గం ఎంతవరకు సపోర్ట్ చేస్తుందో అనేది పెద్ద ప్రశ్నగా మారింది. దీంతో అధికార సిట్టింగ్ ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు మొదటి నుంచీ విమర్శలు ఎదుర్కొన్నారు. నాయకులు కార్యకర్తలపై ఆయన పట్టుకోల్పోవడంతో ప్రతి గ్రామంలోనూ పార్టీలో రెండు మూడు గ్రూపులు ఏర్పడ్డాయి. అందులో ఒక గ్రూపునకు ప్రాధాన్యత ఇవ్వడం మరో వర్గానికి ఇవ్వకపోవడం వల్ల అసంతృప్తి నెలకొంది. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నా వర్గ విభేదాలతో ద్వారకాతిరుమల మండలంలో సొంత పార్టీ నేత గంజి ప్రసాద్ హత్యకు కారకులుగా ఎంఎల్‌ఎపై ఆరోపణలు వినిపించాయి. దీంతో సీటు కేటాయింపు ఉందా లేదా అని సందిగ్ధం నెలకొంది. అనంతరం ఆయనకు కొవ్వూరు సీటును కేటాయించారు. కొవ్వూరు సిట్టింగ్ ఎంఎల్‌ఎ తానేటి వనితను గోపాలపురం నుంచి అధిష్టానం పోటీలో నిలిపింది.

టిడిపిలోనూ గ్రూపుల పోరు తీవ్రంగా ఉంది. మద్దిపాటి వెంకటరాజు ఎంఎల్‌ఎ అభ్యర్థిగా వద్దని అసమ్మతి వర్గం అనేక రూపాల్లో నిరసనలు తెలిపాయి. టిడిపి ఇన్‌ఛార్జిగా ఉన్న ముప్పిడి వెంకటేశ్వరరావును తొలగించి మద్దిపాటి వెంకటరాజుకు ఇంచార్జ్ అప్పగించ డంతో అసమతి వర్గం ఏర్పాటు అవ్వడానికి కారణమైంది. పార్టీ అధినేత చంద్రబాబు మద్దిపాటి వెంకట్రావు నేతత్వంలో అందరూ కలిసి పనిచే యాలని దిశా నిర్దేశం చేసినా అసమ్మతి వర్గాలు సంతృప్తి చెందలేదు. టిడిపిలో రెండు వర్గాలుగా విడిపోవడం వల్ల టిడిపి కంచుకోటగా ఉన్న గోపాలపురం నియోజకవర్గంలో గెలుపు అసాధ్య మని పార్టీ నేతలు గందరగోళంలో ఉన్నారు. ఈ విభేదాలతో టిడిపి పార్టీ అధిష్టానం అసంతప్తి వర్గాల నాయకులతో మరోసారి చర్చలు జరిపి వర్గ పోరును చక్కదిద్దారు. అనంతరం నియోజవర్గంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ ఏక తాటిపై ఐక్యంగా ప్రచార కార్యక్రమంలో ముందుకు సాగుతున్నారు. బిజెపి జనసేన టిడిపితో కలిసి రావడంతో నియోజవర్గంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా కలిసి పనిచేయడంతో కూటమి తెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో కూడా స్థానిక నేతకు కాక స్థానికేతర నాయకులకు సీటు కేటాఇంచడంతో అసమ్మతి వర్గం పోరు కూడా పార్టీకి తప్పలేదు. కాంగ్రెస్ పార్టీ కూడా తెలంగాణలో ఎన్నికల ఫలితాల్లో గెలుపొందిన తరువాత రాష్ట్రంలో కూడా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తూ గెలుపు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తోంది. దీంతో నియోజక వర్గంలో అన్ని పార్టీ నేతలు ఎవరికి వారు గెలుపు తమదంటే తమదని చురుగ్గా ప్రచారాలు చేస్తున్నారు. గోపాలపురం వర్గం కంచు కోటగా ఉన్న టిడిపి మళ్లీ దాన్ని నిలబెట్టుకుంటుందా...వైసిపి ఈ కోటకు బీటలు పెడు తుందా అనేది చూడాలంటే జూన్ 4వరకూ ఆగాల్సిందే...

వైసిపి విజయం ఖాయం

సీనియర్ నేత శివరామసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో వైసిపి విజయం ఖాయమని ఆ పార్టీ సీనియర్ నేత శ్రీఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. గురువారం నగరంలోని హోటల్ షెల్టాన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సిటింగ్ ఎంపీ, సిటీ వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి మార్గాని భరత్ రామ్, రాజమండ్రి లోక్‌సభ వైసిపి అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, పలువురు పార్టీ ప్రముఖులతో కలిసి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో వైసిపి గెలవడంతో పాటు ఎవరూ ఊహించని మెజారిటీని భరత్‌కు ఈ నగర ప్రజలు అందివ్వబోతున్నారని జోస్యం చెప్పారు. రాజమండ్రి అంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అమితమైన అభిమానం అన్నారు. అందుకే రాష్ట్రంలో ఏ అసెంబ్లీ నియోజకవర్గానికీ కేటాయించనంతగా నిధులు కేటాయించారన్నారు. భరత్ ద్వారా అభివృద్ధిని పరుగులు పెట్టించారన్నారు. ఆ అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టి జగనన్నకు కానుకగా అందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తాను పార్టీకి దూరంగా లేనని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. సిఎం జగన్ అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తున్నానని తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్థుల కోసం ప్రచారం చేస్తున్నానని తెలిపారు. రీజనల్ కో-ఆర్డినేటర్ మిథున్‌రెడ్డి తనపై ఉన్న అభిమానంతోనే ఇంటికి వచ్చారన్నారు. పార్టీ జెండాయే తన అజెండా అన్నారు. ఒక పార్టీలో ఉంటూ మరో పార్టీ విజయం కోసం పనిచేయడం తనకు చేతకాదని స్పష్టం చేశారు.

11తో ప్రచారానికి తెర

-శనివారం సాయంత్రం 6 తరువాత నిషేధం
-12 , 13 తేదీల్లో ప్రకటనలకు అనుమతి తప్పనిసరి
- జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత వెల్లడి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి మే 13 సోమవారం పోలింగు రోజును పురస్కరించుకుని ఎన్నికల పోటిలో నిలిచే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు మే 11 శనివారం సాయంత్రం 6.00 గంటలు దాటిన తర్వాత ఎలాంటి ప్రచారాలు, సభలు ర్యాలీలు నిర్వహించడానికి వీలు లేదని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె. మాధవీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు పోలింగు రోజున పోలింగు ముగిసే సమయానికి 48 గంటల ముందు ఎన్నికల ప్రచారాలు నిర్వహించరాదన్నారు. ఇప్పటి వరకు ఆయా రాజకీయా పార్టీలు అభ్యర్థులు రాత్రి 10 గంటల తర్వాత మరియు ఉదయం 6.00 గంటలలోపు బహిరంగ సభలు నిర్వహించరాదన్న నిబంధన అమలు చేయడం జరిగిందన్నారు. మే 13 వ తేదీ సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అనుమతించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మే 13 వ తేదీ సోమవారం సాయంత్రం 6.00 గంటల వరకు పోలింగు కు అవకాశం ఉందని తెలిపారు. పోల్ ముగియడానికి నిర్ణయించిన సమయం అనుసరించి అంతకు 48 గంటల ముందు అనగా శనివారం సాయంత్రం 6.00 గంటలు వరకు బహిరంగ సభలు మరియు ఊరేగింపులను నిర్వహించడానికి అవకాశం ఉంది, తదుపరి ఎటువంటి ప్రచారాలు , సభలు

సమావేశాలు నిర్వహించారు. సువిధా ద్వారా ప్రచారాలు, వాహనాలు ద్వారా మైక్ ప్రచారం, వీడియో ప్రదర్శన, బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర ప్రచార అనుమతులు నిలుపుదల చేయాలని కోరడం జరుగుతున్నట్లు తెలిపారు.

పత్రికల్లో ప్రకటనకు అనుమతి తప్పనిసరి

మే 12, మే 13 తేదీల్లో పత్రికల్లో ఇచ్చే ప్రకటనలకీ సంబంధించి 48 గంటల ముందుగా ఆయా ప్రకటనల వివరాలతో ఎంసిఎంసి కమిటీ ధరకాస్తు చేసుకుని అనుమతులు పొందాలని జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత తెలిపారు. బొమ్మూరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన "మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎంసిఎంసి)ని సంప్రదించి దరఖాస్తులు అందజేసి వారికి కావలసిన అనుమతులు ముందస్తుగా పొందాలని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇతరులు తమ రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతులు పొంది, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని, జిల్లా ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కోరారు. పత్రికా యాజమాన్యాలు ఆయా ప్రకటనల అనుమతి ఉత్తర్వులను నిర్ధారణ చేసుకుని తదుపరి మాత్రమే పత్రికల్లో ప్రచురించాలని అన్నారు.

స్వర్ణాంధ్ర ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎండ వానల నుంచి రక్షణ కొరకు వృద్ధులు, నిరాశ్రయులకు స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వాహకులు గుబ్బల రాంబాబు చేతుల మీదుగా 100 మందికి గొడుగులు పంపిణీ చేశారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గొడుగులు అందించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సేవా సంస్థలో లబ్ధిదారులుగా ఉన్న వారి కోసం కాళ్లకు చెప్పులు, కట్టుకునే బట్టలు, కాస్మోటిక్స్, చేతి కర్రలు, చేతి సంచులు, చేతి ఖర్చులకు డబ్బులతోపాటు నెత్తిమీద రక్షణ కొరకు గోడుగులను కూడా అందించినట్లు తెలిపారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

నా క్లయింటు **మార్గాని గంగారావు,** S/o. అప్పారావు, డో.నెం. 2-29, రాజానగరం, తూర్పుగోదావరి జిల్లాలో నివసిస్తున్న నా క్లయింటు యొక్క **615/2009, Dt. 26-2-2009,** రాజానగరం సబ్‌రిజిస్ట్రర్ ఆఫీస్‌లో రిజిస్ట్రీ కాబడిన దస్తావేజు ది. 28-4-2024వ తేదీన రాజమండ్రి కోటిపల్లి బస్టాండ్ వద్ద జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా కోటిపల్లి బస్టాండ్ వద్ద పడిపోయినది. ఎంత వెతికినా కనిపించలేదు. కనుక ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియపర్చవలసిందిగా కోరడమైనది.

దాసరి సంజయ్ గుప్తా, అడ్వకేట్
డో.నెం. 9-25-8, గుండువారి వీధి
మెయిన్‌రోడ్డు, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా
సెల్: 93914 73714

పాస్‌పోర్టు పోయినది

గిడ్ల శ్రీనివాస రావు, నివాసం డోర్ నెం. 2-58-8/2, శంభునగర్, I.L.T.D. Gate రాజమహేంద్రవరం అర్బన్ అను నేను ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నేను **ఒరిజినల్ పాస్‌పోర్టు** (**నెం.**Z4106444, Date of Issue 23.05.2017, Date of Expiry 22.05.2027 **గలది**) కలిగి ఉన్నాను. సదరు పాస్‌పోర్టును తీసుకొని మా ఇంటి వద్ద నుండి కోటిపల్లి బస్టాండ్‌నకు జిరాక్స్ నిమిత్తం వెళ్తుండగా మార్గమధ్యలో సదరు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు జారిపడిపోయినది. ఎంతవెదికిననూ దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన యెడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు. సెల్ నెం.**9951794899**

చెక్కులు పోయినవి

కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, జగన్నాధపురం, చిన్న మార్కెట్ సెంటర్, సామ స్కూల్ వీధి, డోర్ నెం. 54-3-6 రు కాపురస్తులు వానపల్లి మధుసూదనరావు గారి భార్య వానపల్లి మల్లికదేవి గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా యొక్క బ్యాంకులకు సంబంధించిన అనగా నేను ది. 3-5-2024వ తేదీన మా ఇంటి నుండి చిన్న మార్కెట్ వెళ్ళి వస్తుండగా చిన్న మార్కెట్ ఏరియాలో నా యొక్క హ్యాండ్ బ్యాగ్ పోయినది. ఆ బ్యాగు నందు నేను సంతకములు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్‌కు సంబంధించిన చెక్కులు నెం. 2019631 to 2019633, 2019635, 2019637 to 2019650 మరియు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు సంబంధించిన చెక్కులు నెం. 637926 to 637930 కలవు. కావున సదరు బ్యాగు ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

వానపల్లి మల్లికదేవి
W/o. మధుసూదనరావు, డోర్ నెం. 54-3-6,
చిన్న మార్కెట్, సామ స్కూల్ వీధి, జగన్నాధపురం
కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ
కాకినాడ జిల్లా, సెల్: 7075045747

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కాకినాడ
O.S. No. 520/2020

Between:
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
తాళ్ళరేవు బ్రాంచ్,
రి.ప్ర.బై సీనియర్ మేనేజర్ **-వాది**
మరియు
1. తూరల రమేష్
2. తూరల మీనాక్షి
3. గంట్లపు కనకరాజు, S/o. సత్యనారాయణ, వయస్సు 38 సం॥లు, డో.నెం. 3-81, రావిచెట్టు సెంటర్, గైగోలుపాడు, రమణయ్యపేట, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ. **-ప్రతివాద్లు**

ఈ నంబరు దావాలో 3వ ప్రతివాది శ్రీ గంట్లపు కనకరాజు గారు ఎన్ని పర్యాయములు కోర్టు నుంచి దావా సమన్లు పంపించిననూ అందుకొనక Evade చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం **దివి. 17-5-2024 ఉదయం గం॥ 10.30 ని॥** లగాయతూ మీరు అనగా 3వ ప్రతివాది శ్రీ కోర్టు వారి సముఖమున హాజరై సమాధానము చెప్పుకోని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు తీర్మానింతురని యిందు మూలముగా తెలియజేయడమైనది.

భమిడిపాటి వెంకట రామశర్మ
కాకినాడ న్యాయవాది, కాకినాడ
01-5-2024 సెల్:9849289838

మృతుని కుటుంబాన్ని తలారి పరామర్శ

ప్రజాశకి - తాళ్లపూడి

తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామంలో ఇటీవల పిడుగుపాటుతో మం ణించిన కవల నాగేశ్వరరావు కుటుంబాన్ని కొవ్వూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి తలారి వెంకట్రావు గురువారం పరామ ర్శించారు. సంఘటన ఎలా జరిగిందో అడిగి తెలుసుకుని కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. తలారితోపాటు ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, బల్లిపాడు సర్పంచ్ ఎల్లిన శివరామకష్ణ, గజ్జరం సర్పం చ్ డాక్టర్ గండి రాంబాబు, నాయకులు కొయ్య దుర్గారావు తదితరులు ఉన్నారు.

పరామర్శిస్తున్న ఎంఎల్‌ఎ తలారి

రెండు పేర్లు నాకు సంబంధించినవే

నేను ముప్పిడి కుటుంబరావు అలియాస్ ముప్పిడి కోటుంబరావు, డి.నెం.3-87-1, డి.ముప్పవరం, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా., ఇందుమూలంగా గంభీరంగా ధృవీకరిస్తున్నాను. మరియు ఈ క్రింది విధంగా ప్రమాణం చేస్తున్నాను నా పేరు ముప్పిడి కుటుంబరావు అదే పేరు నా ఆధార్ కార్డ్ నెం.8963 9804 8564లో పేర్కొనబడింది. కానీ నా పాన్‌పోర్ట్ నెం.G6030948లో నా పేరు ముప్పిడి కోటుంబరావుగా పేర్కొనబడింది. కాబట్టి రెండు పేర్లు నాకే చెందుతాయి.

ఫోన్: 8712196455

హోమ్ ఓటింగ్‌కు అనూహ్య స్పందన

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఎన్నికల సంఘం నూతనంగా అమలులోకి తీసుకువచ్చిన హోమ్ ఓటింగ్ ప్రక్రియకు నియోజకవర్గంలోని హోమ్ ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఓటు వేయడంతో అనూహ్య స్పందన లభించింది. జిల్లా వ్యాప్తంగా మంగళవారం మరియు బుధవారాల్లో జరిగిన హోమ్ ఓటింగ్ లో ముమ్మిడివరం అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో మొత్తం 171 మంది హోమ్ ఓటర్లు అర్హత కలిగి ఉండగా మంగళవారం 88 మంది(47.95 శాతం) ఓటు హక్కును వినియోగించుకోగా, బుధవారం 78 మంది హోమ్ ఓటింగ్ వినియోగించుకోవడంతో 166 మంది హోమ్ ఓటింగ్ ను సద్వినియోగం చేసుకున్నారన్నారు. హోమ్ ఓటింగ్ 97 శాతం జరిగినట్లు రిటర్నింగ్ అధికారి మదన్‌మోహన్ రావు తెలిపారు. ఆలాగే పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా నియోజకవర్గానికి సంబంధించి 96.35 శాతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను సద్వినియోగం చేసుకున్నారు. నియోజకవర్గంలో 1642 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కు అర్హత కలిగి ఉండగా 1582 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నట్లు ఆర్ఓ తెలిపారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **KOTHAPALLI BHASKARA RAMAM**
S/o. Venkata Ramam, D.No. 1-6, Sivalayam Street, Kapavaram Village, Korukonda Mandal, E.G.Dist., A.P.

Name of the Political Party : **RASHTRIYA PRAJA CONGRESS (SECULAR)**
Name of the Election : **General Assembly Elections - 2024**
Name of Constituency : **49 – RAJANAGARAM CONSTITUENCY**

I **KOTHAPALLI BHASKARA RAMAM** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	SC, ST Special Court, Rajamahendravaram	Cr. No. 34/2015 of Korukonda P.S.	Under Investigation	U/s. 420 SC, ST 10 & 11 S.C.No. 186/2016 SC, ST Special Court

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
NOT APPLICABLE			

అన్ని రంగాల్లో రజకులకు ప్రాధాన్యత

ప్రజాశకి-అమలాపురం రూరల్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రజకులకు అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పిస్తామని కూటమి బలపరిచిన అమలాపురం అసెంబ్లీ ఎంఎల్ఎ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. గురువారం ఆయన స్వగృహంలో జిల్లా బిసి సెల్ కార్యదర్శి అధికారపు వీర వెంకట సత్యనారాయణ(బాబ్జి) ఆధ్వర్యంలో ఆనందరావును మర్యాదపూర్వకంగా కలిసి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా రజక సంఘ నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల కూటమి బలపరిచిన అసెంబ్లీ అభ్యర్థులను, అలాగే కూటమి బలపరిచిన అమలాపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థి గంటి హరీష్ మాధూర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి తమ వంతు కృషి చేస్తామని ఆనందరావుతో అన్నారు. ఈ కార్యక్రమంలో అంబాజీపేట మండల బిసి సెల్ ఉపాధ్యక్షుడు నేదునూరి కళ్యాణ్, టిడిపి గ్రామ సెక్రటరీ కమిడి వీర వెంకట సత్యనారాయణ(అబ్బు), పేట ఏడుకొండలు, నేదునూరి వెంకటరమణ, కాశి తదితరులు పాల్గొన్నారు.

ఆనందరావుకు తమ సంఘీభావాన్ని తెలుపుతున్న రజక నాయకులు

గ్రామాల్లో ఆనందరావు ఎన్నికల ప్రచారం

అమలాపురం మండలం పాలగుమ్మి, జనుపల్లి గ్రామాల్లో కూటమి బలపరిచిన అమలాపురం అసెంబ్లీ ఎంఎల్ఎ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోటారు సైకిళ్లపై యువత, అలాగే మహిళలు భారీ సంఖ్యలో ఆనందరావు వెంట ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటికీ తిరిగి తమకు ఓటు వేసి గెలిపించాలని ఆనందరావు కోరారు. జనపల్లి గ్రామంలో వాకపల్లి వెంకట్ నాయుడు ఆధ్వర్యంలో వైసిపిని వీడి టిడిపిలో భారీగా చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్ల రమణబాబు, ఎస్‌సిసెల్ నాయకులు ఈతకోట నగేష్, సర్పంచ్ గానాల భారతి, బండారులంక గ్రామ సర్పంచ్ పెనుమల సునీత, జనసేన పార్టీ నాయకులు ఏడిద శ్రీను, బొర్రా ఈశ్వరరావు, వేగిరాజు వెంకటరాజు, ముత్తాబత్తుల రమణ, కొప్పిశెట్టి కష్ణ, కొప్పిశెట్టి సత్తిబాబు, దూలపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి

ప్రజాశక్తి-రాజోలు

. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్ర పరిస్థితి ఛిన్నాభిన్నమైందనిని టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు విమర్శించారు. రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థి దేవ వరప్రసాద్ తో కలిసి కూటమి అభ్యర్థుల విజయం కోసం గురువారం రాజోలు, శివకోటి గ్రామాలలో నిర్వహించిన రోడ్ షోలో సతీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివకోటిలో సతీష్ బాబు మీడియాతో మాట్లాడారు. కూటమి ఎపి రాజకీయాల్లో సరికొత్త ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. ప్రతీ ఎన్నికల్లో సానుభూతి రాజకీయాలతో లబ్ధి పొందాలని జగన్ ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ ఎన్నికలలో సానుభూతి కోసం జగన్ చేసిన అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయని అన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో సిఎం వైఎస్.జగన్ దేశం విడిచి వెళ్లేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారని సతీష్ బాబు ఆరోపించారు. రాష్ట్రం తిరిగి కోలుకోవాలంటే కూటమి గెలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జగన్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో 85 శాతం విఫలమయ్యారని ఆరోపించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌కు ఇదే ఆఖరి ఛాన్స్ అని, ఎపి ప్రజలు మరో ఛాన్స్ ఇవ్వబోరని చెప్పారు.

విలేకరులతో మాట్లాడుతున్న సతీష్‌బాబు

FORMAT –C1

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases:

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **KONDETI CHITTIBABU**
S/o. Nageswara Rao, Resident of D.No. 5-136, B.S.Murthy Road, Nagaram (V), Mamidikuduru Mandal, Dr. B.R.Ambedkar Konaseema Dist, A.P - 533247.

Name of political party : **INDIAN NATIONAL CONGRESS**
Name of Election : **General Assembly Elections - 2024**
*Name Constituency : **46 - Gannavaram (SC), Assembly Constituency**

I, **KONDETI CHITTIBABU** (NAME of CANDIDATE), A CANDIDATE for the Above mentioned election,declare for public information the Following Details about my criminal Antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court & date(s) of order(s)	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
3	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENES

Sl. No	Name of Court & date (s) of order(s)	Description of office(s) & Punishment imposed	Maximum Punishment Impose
1.	Judicial Megistrate of First Class - Razole 11-08-2004 1 st ADDL SESSIONS JUDGE RAJAHMUNDRY on 20-2-2006	TWO YEARS OF R.I & FINE OF RS.2,000/- FOR SEC.403. AND THREE YEARS OF R.I & FINE OF RS.3,000/- FOR SEC.420 IPC.	CRIMINAL APPEAL NO. 143/2004 THE SAID APPEAL DISPOSED BY 1 st ADDL SESSIONS JUDGE RAJAHMUNDRY ON 20-2-2006 AND DIRECTED THE APPELLANT BE RELEASED UNDER SECTION 4 (1) OF P.O. ACT AND EXECUTING BOND FOR Rs.25,000/- WITH TWO SURITIES EACH IN A LIKE SUM AND RECEIVE THE SENTENCE WHEN CALLED UPON DURING A PERIOD OF 3 YEARS AND MEAN TIME KEEP UP PEACE AND GOOD BEHAVIOUR, BY CONCIDERING CHARACTER AND ANTECEDENTS REPORTED BY A.D.P.O AND FINE AMOUNT PAID BY THE APPELLANT ORDER TO BE REFUNDED AFTER EXPIRY OF APPEAL TIME. ACCORDINGLY THE CASE WAS DISPOSED OF.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September court in WP (Civil) No 536 of 2011 (Public Interest & ors Vs Union of India)

Name and Address of candidate: I **VEERA VENKATA RUDRARAJU GIDUGU** * son/daughter/wife of **LATE SURYARAO, age 55 years, resident of D No 3-3-70/3, Krishna Rao Street, K Agraharam, Amalapuram – 533 201, Dr B R Ambedkar Konaseema Dist.,**

Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS**
Name of Elections : **GENERAL ELECTION FOR THE HOUSE OF LOK-SABHA (PARLIAMENT)**
Name of constituency : **8-RAJAMAHENDRAVARAM PARLIAMENT SEGMENT**

I, **VEERA VENKATA RUDRARAJU GIDUGU** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal cases

Sl No	Pending Criminal cases			Details about cases conviction for criminal offences	
	Name of Court	Case No and Status of Case	Section(s) of Acts Concerned and brief description of offence(s)	Name of court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	II Additional Junior Civil judge cum Judicial First Class Magistrate, Mangalagiri	Cr NO 95 of 2024 on 22-02-2024 Pending investigation	151 crpc	NIL	Nil

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

VEERA VENKATA RUDRARAJU GIDUGU
Indian National Congress, 8-Rajamahendravaram Parliament Segment

పోలింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

ఈనెల 13 వ తేదీ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఈ నెల 13న పోలింగ్ సజావుగా నిర్వహించేలా పటిష్ట మైన ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛ, శాంతియుత వాతావరణంలో హింసారహితంగా నిర్వహించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఎన్నికల పోలింగ్ కు సంబంధించి శాంతి భద్రతలు, ఎన్నికలను అత్యంత పారదర్శకత తో నిర్వహించేందుకు అన్నిచర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, డ్రగ్స్ వంటివి ఓటర్లను ప్రభావితం చేయకుండా కట్టుదిట్టమైనచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ రవాణా నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అలాంటి బందాలపై జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోలింగుకు 48 గంటల ముందు సైలెంట్ పిరియడ్‌గా నిర్ధారించారన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు డబ్బు, మద్యం వంటి తాయిలాల పంపిణీకి ప్రయత్నాలు జరుగుతాయని అలాంటి చర్యలను కట్టుదిట్టంగా నియంత్రించేందుకు మోడల్ కోడ్ బందాలు మరింత నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. ఎన్నికల్లో అన్ని పార్టీలకు వివిధ అంశాల్లో సమాన అవకాశాలు కల్పించాలన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా వచ్చి నిర్భయంగా వారి ఓటు హక్కును వినియోగిం చుకునే ప్రశాంతమైన వాతావరణాన్ని పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎక్కడా రీ పోలింగ్‌కు అవకాశం లేకుండా ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలన్నారు. సూక్ష్మ పరిశీలకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ భద్రతా సిబ్బంది తదితరాలకు సంబంధించి నిశిత పరిశీలన అవసరమని పేర్కొన్నారు. ఇసిఐ మార్గదర్శ కాలను పాటిస్తూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీల నతో పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సూక్ష్మ పరిశీలకులు కషి చేయాలన్నారు. ఇసిఐ మార్గదర్శ కాలకు అనుగుణంగా విధులపై స్పష్టమైన అవగాహన పెంపొందిం చుకుని పోలింగ్ ప్రక్రియ సాఫీగా జరిగేందుకు కషి చేయాలన్నారు.. ప్రతి అంశంపై ప్రత్యేక దష్టి సారిం చాలన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సూక్ష్మ పరిశీలకులు చర్యలు తీసుకోవాలని కోరారు. పోలింగ్ సమయంలో గుర్తించిన సమస్యాత్మక ఘటనలు, ఉల్లం ఘనలను సాధారణ పరిశీలకులకు నివేదించాలని స్పష్టంచేశారు. మాక్ పోలింగ్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేలా సూక్ష్మ పరిశీలకులు పర్యవేక్షించా లన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణలో అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థుల, ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 15,31,410 మంది ఓటర్లు న్నార న్నారు. అందరికీ ఓటరు స్లిప్పులు అందిం చే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. జిల్లా లోని అమలాపురం పార్లమెంట్ స్థానానికి 15 మంది, 7 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 91 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని చెప్పారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా హోమ్ ఓటింగుకు సంబంధించి 85 ఏళ్ల పైబడినవారు 40 శాతం విక లాంగత్వం కలిగిన వారు 1,251 మంది ఓం ఓటింగ్కు అర్హత సాధిం చారని వీరికి పోస్టల్ బ్యాలెట్ అందించి పోలింగ్ ప్రక్రియ ముమ్మ రంగా కొనసాగుతోందన్నారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి ఎన్నికల సమయంలో అనవసర ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని హితవు పలికారు. ప్రభుత్వ ఉద్యోగులు, అత్యవసర సేవలలో నిమగ్నమై ఉన్న సిబ్బంది ఎవరూ ఓటు హక్కును కోల్పోనవసరం లేకుండా ఫామ్-12 దరఖాస్తు అందించి ఉద్యో గులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామన్నారు. వేరే జిల్లాలలో ఓటు హక్కు కలిగి స్థానికంగా ఉద్యోగాలు నిర్వహిస్తున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌలభ్యం కల్పించామన్నారు. జిల్లా వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ దాదాపు పూర్తిగా వచ్చిందని తెలిపారు. ఒక్కొక్క నియోజకవర్గంలో పోటీలో అభ్యర్థుల సంఖ్య 16 కన్నా తక్కు వగా ఉన్న నేపథ్యంలో కోనసీమ జిల్లావ్యాప్తంగా పార్లమెంటు, అసెం బ్లీ స్థానాలకు సింగిల్ బ్యాలెట్ యూనిట్ తోనే పోలింగ్ నిర్వహించే అవకాశముందన్నారు. ఈ నెల 12వ తేదీ ఆదివారం డిస్ట్రిబ్యూషన్ కేంద్రా ల నుంచి పోలింగ్ సిబ్బందిని ఇవిఎంలు సామగ్రితో పాటు వాహనాల్లో తరలిస్తారన్నారు. 991 పోలింగ్ కేంద్రాలకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సజావుగా నిర్వహిస్తూ ,ప్రజాస్వామ్య సాంప్రదా యాలు, స్వేచ్ఛాయుత, నిష్పక్ష పాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెట్టాలన్నారు.

11వ తేదీ 5 గంటలకు ముగియనున్న ప్రచార గడువు

అమలాపురం ఈనెల 11వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు సాధారణ ఎన్నికల ప్రచార గడువు ముగియనుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రచారగడువు ముగియనున్న నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీ జిల్లాలో ఓటర్లు కాకుండా జిల్లా నివాసి కాని వారు స్థానికంగా లాడ్జీలు, హోటళ్లలో ఎన్నికలు పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు తాత్కాలిక వసతి, నివాసాలు చేయ రాదని ఆయన స్పష్టం చేశారు.

ఈ విషయాన్ని అందరూ గమనించి జిల్లా నివా సులు కాని వారు ఆ సమయంలో స్థానికంగా ఉండ కుండా తమ జిల్లాలకు వెళ్లా ల్సిందిగా తెలిపారు. లాడ్జీలు, హోటల్స్ యాజమాన్యాలు బయట జిల్లాల వాళ్ళు స్థానికంగా బస చేయకుండా తగు జాగ్రత్తలు భారత ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుండి ఈ నెల ఎనిమిదో తేదీ వరకు నగదు రవాణా కు సంబంధించి ఆధారాలు చూపలేని నిధులైన రూ. కోటి 19 లక్షల 78 వేల 926 సీజ్ చేశారన్నారు. పరిమితమైన నగదు రవాణా సంబంధించి సరైన ఆధా రాలు చూపిన వారి నిధులను ఎప్పటి కప్పుడు రిలీజ్ చేస్తారని ఆయన అన్నారు.

వైసిపికి ఓటు వేయాలి: పొన్నాడ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని ముమ్మిడివరం అసెంబ్లీ వైసిపి అభ్యర్థి పొన్నాడ సతీష్ కుమార్ అభ్యర్థించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో గురువారం సతీష్ కుమార్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిపాల చెరువు ప్రాంతంలోని పెయ్యిలవారి పేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. గత ఐదేళ్లలో నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు మరింతగా అమలు జరగాలంటే వైసిపికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ కమిడీ ప్రవీణ్ కుమార్, హితకారిణి సమాజ్ ఛైర్‌పర్సన్ కాశి ముని కుమారి, వార్డు కౌన్సిలర్లు, జెడ్‌పిటిసి సభ్యులు, ఎంపిపి లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న ముమ్మిడివరం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి పొన్నాడ

Format C-l

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors.Vs. Union of India &Anr.)

Name and address of candidate: **PARAMATA SYAM KUMAR**, S/o. **RAMA MURTHY**, D. No. 2-69, Samanasa Village, Amalapuram Mandal, Dr. BR Ambedkar Konaseema District – 533 213

Name of political party: **INDIPENDENT**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **General Election – 2024 (APLA)**

*Name of Constituency: **44-AMALAPURAM (SC) ASSEMBLY CONSTITUENCY**

I, **PARAMATA SYAM KUMAR** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court/Police Station	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Hon'ble AJFCM Court, Amalapuram	**Cr. No. 105/2010**	In this case both parties were compromised in Lok-Adalath by the Hon'ble AJFCM Court, Amalapuram on 05.09.2017.	**U/s 341, 149, 147,427 IPC and Sec 3 PDPP Act**
2	Amalapuram Taluk P.S	**Cr. No. 79/2016**	In this case both parties were compromised u/s 320(8) Cr.P.c before Lok-Adalath Court, Amalapuram on 13-03-2018.	**U/S 498(A), 506 r/w 34 IPC**
3	Amalapuram Town PS	**CC No. 285/2022**	C.C. awaited / charged on 31.10.2022	**U/S 341 R/w 34 IPC.**
4	Amalapuram Town PS	**CC No. 139/2023**	Case is UI	**U/S 341 R/w 34 IPC.**
5	Amalapuram Town PS	**CC No.67/2024**	Case is UI	**U/S 323,506 R/w 34 IPC.**

(B) Details about cases of conviction for criminal offences

Sl.no.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
Nil	Nil	Nil	Nil
Nil	Nil	Nil	Nil
Nil	Nil	Nil	Nil

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **BANDARU SATYANANDA RAO** s/o (late) Buli Satyam, Door No. 3-24, Vadapalem (V), Kothapeta Mandal of DR.B.R.Ambedkar Konaseema District .

Name of political party : **TELUGU DESAM**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTION 2024 [APLA]**

* Name of Constituency : **47-KOTHAPETA**

I, BANDARU SATYANANDA RAO (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal Cases

S. No	Name of Court	Case No and dated.	Status of case(s)	Section of the Acts Concerned & brief description of offence(s)
1	XIII Additional Chief Metropolitan Magistrate, Hyderabad, Telangana State.	CC 4252/2022 Date-03-12-2021	For framing charges, Cr.P.NO 10386/2022 filed before the Hon'ble High court of Telangana for stay of all proceedings in CC 4252/2022 and the Hon'ble High Court Granted interim order in I.A 1/2022 to stay all proceedings in CC 4252/2022 on the file of Hon'ble Additional Chief Metropolitan Magistrate, Hyderabad, Telangana State.	Sec. 498(A), 406 I.P.C Sec 3 & 4 of dowry Prohibition Act

(B) Details about cases of conviction for criminal offences

S.No	Name of court & date(s) of Order(s)	Description of offence (s) Punishment imposed	Maximum Punishment imposed
Nil	Not applicable	Not applicable	Not applicable
Nil	Not applicable	Not applicable	Not applicable
Nil	Not applicable	Not applicable	Not applicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note:

1. The particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters.
2. The matter in newspapers shall be published in font size of at least 12.
3. Details should be given separately for each case in separate rows.
4. If a candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her.
5. The candidate shall report about publishing of declaration regarding criminal cases immediately after such publication to the Returning Officer. In addition, he shall submit a report about publishing of the declaration regarding cases in Format C-4 along with the account of election expenses within 30 days of declaration of result of election. (a) In case of elections to the Lok Sabha and the Legislative Assemblies, this shall be submitted to District Election Officer concerned, (b) In case of elections to the Rajya Sabha and the State Legislative Council, this shall be submitted to the Returning Officer concerned.

This may be published in Newspapers and TV from the day following the last day for withdrawal of candidature and upto two days before the date of poll

విద్యాకానుక సక్రమంగా అమలుకు చర్యలు

ప్రజాశక్తి-అలమూరు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పాఠశాలల్లో విద్యా కానుక సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఎ.మధుసూదనరావు అన్నారు. మండలంలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో మండల విద్యా కానుక 5 స్టాక్ పాయింట్‌ను గురువారం ఆయన, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బి.వీరవెంకటసుబ్రహ్మణ్యంతో కలిసి సందర్శించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి పి.వి.సుబ్బరాజు, మండల విద్యావనరుల శాఖ కార్యాలయ సిబ్బంది, సిఆర్‌పిలు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు, ఐఆర్‌పిలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. అలాగే విద్యా కానుక కిట్లు విషయంలో స్టాక్ పాయింట్ వద్ద ఎప్పటికప్పుడు అన్ని రిజిస్టర్లల్లో నమోదులు సక్రమంగా

సిబ్బందికి ఆదేశాలిస్తున్న జిల్లా ఎస్ఎస్ఎపిసి మధుసూదనరావు

జరిగేలా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే పలు అనుమానాలను నివృత్తి చేసి, మండల పరిధిలో పాఠశాలల్లో పంపిణీలో భాగంగా ఎటువంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

శివల్లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కోట శ్రీనివాసరావు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాసరావు ప్రచారం

ప్రజాశక్తి-రామచంద్రపురం

సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోట శ్రీనివాసరావు శివల, దంగేరు, బట్లపాలిక, దరువు పేట, కుడుపూరు, గ్రామాల్లో గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. కేంద్రంలోని మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాసరావు వివరించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరేష్, మండల పార్టీ నాయకులు దొంగ ఉదయ్ కుమార్, పాలిక శివప్రసాద్, శివయ్య ,ఆలీ, పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అంకంపాలెంలో బండారు ప్రచారం

ఆత్రేయపురం: సార్వత్రిక ఎన్నికలు పరిష్కరించుకుని కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గం టిడిపి అభ్యర్థి బండారు సత్యానందరావు గురువారం మండలంలోని అంకంపాలెం గ్రామంలో ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలు వివరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు కరుటూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పుల్లేటికుర్రు లో గిడ్డి సత్యనారాయణ ప్రచారం

పుల్లేటికుర్రులో కూటమి అభ్యర్థి 'గిడ్డి' ప్రచారం

అంబాజీపేట: కూటమి బలపరిచిన పి.గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ గురువారం పుల్లేటికుర్రులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపిపి డివివి.సత్యనారాయణ ఆధ్వర్యంలో లంకతోట, చినలంక, వీవర్స్ కాలనీ, సత్రం వారి వీధిల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే మేలుపై అవగాహన కల్పించారు. రాబోయేది కూటమి ప్రభుత్వమేనని ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారన్నారు. గిడ్డికి గాజు గ్లాసు గుర్తు, కూటమి బలపరిచిన అమలాపురం ఎంపీ టిడిపి అభ్యర్థి హరీష్ మాధూర్‌కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను గిడ్డి అభ్యర్థించారు. నియోజకవర్గ, మండల టిడిపి,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

అయినవిల్లి: మండలం వీరవల్లిపాలెం సీనియర్ వైసిపి నాయకులు అడపా కళ్యాణ్ కూటమి బలపరిచిన పి.గన్నవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ సమక్షంలో గురువారం జనసేన పార్టీలో చేరారు. ఆయనకు జనసేన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించినారు. కళ్యాణ్ మాట్లాడుతూ గిడ్డి సత్యనారాయణ గెలుపునకు మరియు కూటమి బలపరిచిన అమలాపురం ఎంపీ టిడిపి అభ్యర్థి గంటి హరీష్ మాధూర్ విజయానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రాష్ట్ర సర్పంచుల జిల్లా కార్యదర్శి సలాది బుచ్చిరాజు, వీరవల్లిపాలెం దేవస్థానం అధ్యక్షులు ముద్రగడ వెంకట సత్య సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జి.అగ్రహారంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఇంద్ర శేఖర్

వైసిపి ఆధ్వర్యంలో శెట్టిబలిజ ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-అంబాజీపేట

మండలంలోని గంగలకుర్రు అగ్రహారంలో వైసిపి మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ స్వగృహం వద్ద గురువారం మట్టపర్తి మీరా సాహెబ్ అధ్యక్షతన శెట్టిబలిజ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రశేఖర్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో శెట్టిబలిజలంతా వైసిపి అండగా నిలవాలన్నారు. వైసిపి నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సంక్షేమానికి, వారి అభివృద్ధి సారథిగా పనిచేస్తున్న సిఎం వైఎస్.జగన్‌కు మరోసారి పట్టంకట్టాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన వైసిపి తుని పరిశీలకులు, న్యాయవాది కుడిపూడి విద్యా సాగర్ మాట్లాడుతూ శెట్టిబలిజలకు ఉన్నతమైన పదవులు ఇచ్చి గౌరవించింది వైసిపి ప్రభుత్వమేనని అన్నారు. శెట్టిబలిజలంతా వైసిపికి రుణపడి ఉన్నామన్నారు. శెట్టిబలిజలంతా పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి వేణుగోపాలరావు, అమలాపురం ఎంపీ వైసిపి అభ్యర్థి రాపాక వరప్రసాదరావులకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి శెట్టిబలిజ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్ కన్యా కుమారి

గర్భిణుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

గర్భిణులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మండపేటకు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కె.కన్యాకుమారి అన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కపిలేశ్వరపురం మండలంలోని అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యాధికారి డాక్టర్ పి. రత్నకుమారి ఆధ్వర్యంలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపేట గైనకాలజిస్ట్ డాక్టర్ కన్యాకుమారి 31 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో హైరిస్క్ గర్భిణులను 7 మందిని గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు, లేబరేటరీ పరీక్షలు చేసి వారికి మందులను అందజేశారు. అనంతరం గర్భిణులు ఆరోగ్యం పట్ల పాటించవలసిన నియమాలు, జాగ్రత్తలు, తీసుకోవలసిన పౌష్టికాహారం, ఆసుపత్రిలో ప్రసవాల ప్రాముఖ్యత, ప్రభుత్వం ద్వారా కలిగే ప్రయోజనాలను వైద్యాధికారి డాక్టర్ రత్నకుమారి వివరించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె. మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, హెచ్‌వి టి.మేరీమణి, ఎఎన్ఎంలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

పోలింగ్ రోజు సెలవు మంజూరు

ప్రజాశక్తి-అమలాపురం

ఎన్నికల నేపథ్యంలో మే 13న పోలింగ్ దృష్ట్యా దుకాణాలు, వ్యాపార సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆరోజు సెలవు దినంగా ప్రకటిస్తూ రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా కార్మిక శాఖ సహాయ సంచాలకులు టి.నాగలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ జరిగే మే 13న సోమవారం దుకాణాలు, సంస్థలకు సెలవు ప్రకటించారన్నారు. ఏదైనా వ్యాపారం, వాణిజ్యం పారిశ్రామిక సంస్థ, ఏదైనా ఇతర సంస్థలలో ఉద్యోగం చేస్తున్న ప్రతి వ్యక్తి సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేయడానికి సెలవు మంజూరు చేయాలన్నారు.ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం పోలింగ్ రోజు సెలవు దినంగా ప్రకటించారు, అటువంటి వ్యక్తి వేతనాల్లో ఈ సెలవుకు సంబంధించి ఎటువంటి తగ్గింపు చేయ రాదన్నారు. యజమాని సబ్ సెక్షన్-1,2 నిబంధనలను ఉల్లంఘిస్తే యజమాని జరిమానాతో శిక్షార్హులన్నారు. పోలింగ్ జరిగే నియోజక వర్గం వెలుపల పనిచేసే రోజు వారీ వేతనం, సాధారణ కార్మికులు కూడా ఓటు వినియోగించుకోవడానికి అర్హులన్నారు. పోలింగ్ రోజున కార్యాలయం మూసి వేయనప్పటికీ కార్మికులు సెలవు వేతనాలకు అర్హులని తెలిపారు. కార్మికశాఖ ఆదేశాలను యజమానులంతా పాటించి షాపులు, సంస్థల్లో పనిచే స్తున్న కార్మికులకు ఎన్నికల రోజున ఓటు హక్కు వినియోగించుకునేందుకు సెలవు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో ఓటు హక్కు కలిగి ప్రక్కనే ఉన్న కేంద్ర పాలిత ప్రాంతం పాండిచ్చేరి యానాంలో పనిచేస్తున్న కార్మికులకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని యానాంలోని యజమాన్యాలకు ఆమె సూచించారు.

11 నుంచి 144 సెక్షన్ అమలు

ప్రజాశక్తి-అమలాపురం

సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈనెల 11 వ తేదీ నుండి పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని నోటిఫికేషన్ ఉత్తర్వులను ఎన్నికల సంఘం జారీ చేసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న నిర్వహించనున్న పోలింగ్ ప్రక్రియ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ నిషేధాజ్ఞలను అమలు చేస్తోంద న్నారు. కోనసీమ జిల్లాలో సెక్షన్ 144(2) సిఆర్‌పిసి కింద ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుంపుగా ఏర్పడకుండా నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారన్నారు. కాల్పుల ఆయుధాలు ఏదైనా ఇతర ఆయుధాలు, మొద లైన వాటిని తీసుకెళ్లడాన్ని నిషేధించామన్నారు. కేంద్ర పోలీస్ బలగాలు, స్థానిక పోలీసులు, ఉన్నతాధికారు లు ఇప్పటికే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన గ్రామాలను సందర్శించి పోలీస్ కవాతు, ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా భరోసా కల్పించారని అన్నారు.. పోలింగ్ అనంతరం సంబంధిత పోలింగ్ కేంద్రాల నుంచి ఇవిఎంలను, ఎన్నికల మెటీరియల్ ను సురక్షితంగా చేర్చాలన్నారు. స్ట్రాంగ్ రూము లకు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిర్దేశిత దూరంలో మాత్రమే పార్టీ కార్య కర్తలు ఉండేలా, ఎటువంటి పార్టీ జెండాలు, గుర్తులు ఉండ కుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలు ప్రతీ ఒక్కరూ పాటించేలా చూడాలన్నారు. జిల్లా పరిధి లోని పార్లమెంట్‌కు, ఆంధ్రప్రదేశ్ శాసన సభకు సాధారణ ఎన్నికల కోసం నియమించబడిన అన్ని పోలింగ్ కేంద్రాల్లో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ముగిసే ముందు 48 గంటల్లోపు బహిరంగ సభలు, ఊరేగిం పులు అన్ని రకాల ప్రచా రాలు నిషేధించబడ్డాయన్నారు. ఈ ఆదేశాలు పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అమల్లో ఉంటాయని ఆయన అన్నారు.



దాతదంపతులకు స్వామి వారి చిత్రపటం బహూకరణ

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి దేవస్థానం శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు గురువారం దాత విరాళం అందజేశారు. తణుకుకు చెందిన వన్నెంరెడ్డి సత్యనారాయణ నీలిమ దంపతుల కుమారుడు జయన్స్ ఆదిత్య పుట్టినరోజు నవంబర్3. ప్రతి సంవత్సరం ఈ తేదీన అన్నదానము జరిపించు నిమిత్తం దాతలు రూ.లక్ష విరాళంగా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు,. ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది దాత దంపతులకు స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదం అందజేశారన్నారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మెయిన్ రోడ్ కాకతీయ కళ్యాణమండపం సెంటర్ వద్ద గురువారం చాగల్లు మండలం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుచేశారు. గురువారం 38వరోజు మజ్జిగదాతలు జుట్టా రామానుజమ్మ(బొజ్జమ్మ) జ్ఞాపకార్థం వారి కుమారులు మరియు కుటుంబసభ్యులు దాతత్వముతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలకు చాగల్లుమండలం మానవత స్వచ్ఛందసేవా సంస్థకతజ్ఞతలు తెలిపారు. వేసవికాలం దృష్ట్యా దాతలు సహకారం అవసరమని ట్రస్ట్ నిర్వాహకులు కొట్టారు శ్రీనివాస్ జజ్జవరపు వెంకటకృష్ణ ప్రసాద్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండలంలోని గుత్తెనదీవి సబ్ స్టేషన్ 33/11 కెవి.లైన్ మరమ్మతులు, ట్రీ కటింగ్ నిమిత్తం శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మోకారవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎదుర్లంక, పాతఇంజరం, గుత్తెనదీవి గ్రామాలకు నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని ఆయ న తెలిపారు. ఆక్వా, గృహ విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించవలసిందిగా ఆయన కోరారు.

సుపరిపాలన అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-రామచంద్రపురం

సుపరిపాలన అందించడమే పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా లక్ష్యం అని ఆ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి జుత్తుక వెంకటరావు తెలియజేశారు. గురువారం ఆయన ద్రాక్షారామలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పిరమిడ్ పార్టీ ధ్యాన కేంద్రం నుంచి అభ్యర్థులను పోటీలో ఉంచిందన్నారు. అందులో భాగంగా తాను రామచంద్రపురం ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను అన్నారు. తనకు ఎన్నికల గుర్తుగా టీవీని కేటాయించారని ఈ మేరకు నియోజకవర్గం పిరమిడ్ ధ్యాన కేంద్ర సిబ్బంది ప్రచారం నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. కార్యక్రమంలో ధ్యాన కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కండువా కప్పుతున్న దాట్ల, యానాం ఎంఎల్ఎ అశోక్

టిడిపిలో చేరిన సుంకరపాలెం సర్పంచ్

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు, సుంకరపాలెం సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు యానం ఎమ్మెల్యే గొల్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన చొల్లంగి, ఇందిరమ్మ కాలనీ, శ్రీపాదం వారి పేట ప్రాంతాల్లో దాట్లతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, నాయకులు కట్ట త్రిమూర్తులు, గంగ సూర్యనారాయణ, రాయుడు గంగాధర్, గర్రె లక్ష్మీనారాయణ, ఈతమూడి రాఘవ పాల్గొన్నారు.

ఓట్ల కోసం ప్రలోభాల వల

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

పోలింగ్ సమయం దగ్గర పడుతోంది. మరో మూడు రోజుల్లో ఓట్లు వేసేందుకు ఓటర్లు సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రలోభాలకు తెరలేపారు. ముఖ్యంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీలో ఉండటంతో ప్రలోభాల వ్యవహారంతో మరింతగా వేడెక్కింది. ఈ నియోజకవర్గం నుంచి మొత్తం 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అయితే ప్రధాన పోటీ అధికార వైసిపి అభ్యర్థి వంగా గీత, జనసేన అభ్యర్థి పవన్ కళ్యాణ్ మధ్యనే నెలకుంది. ఈ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓడించాలనే లక్ష్యంతో అధికార వైసిపి మరింతగా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు సన్నహాలు జరుగు తున్నాయి. ఇప్పటికే తీర ప్రాంత గ్రామాల్లో ఉన్న రేషన్ కార్డు కల్గిన మత్స్యకారులకు రూ.1500 చొప్పున రెండు ప్రధాన పార్టీలు అందచేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రెండు ప్రధాన పార్టీలు ఓటుకు రూ.3 వేలు చొప్పున పంపిణీని ప్రారంభించారు. ఎటువంటి భయం లేకుండా యధేచ్ఛగా నగదు పంపిణీ జరుగుతున్నా ఎన్నికల అధికారులు పత్తా లేకుండా పోతున్నారు. గతంలో నియోజకవర్గంలో ఈ పరిస్థితి లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ డబ్బు పంపిణీలో ఇతర ప్రాంతాలకు చెందిన వారే క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయా సామాజిక వర్గాల వారీగా ఓటు విలువకు ధర నిర్ణయించి పంపిణీ చేస్తున్నారు. పారదర్శకంగా ఓటు వేసేలా చర్యలు తీసుకోవాల్సిన ఎన్నికల సంఘం ఏమాత్రం పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఒ రామ్‌సుందర్ రెడ్డి

సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి

ప్రజాశక్తి - పిఠాపురం

పోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ఎన్నికల ప్రక్రియ అంతా పారదర్శకంగా జరిగేందుకు కృషి చేయాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యా లయంలో నియోజకవర్గానికి సంబంధించి సెక్టార్, అసిస్టెంట్ సెక్టార్, రూట్ అధికా రులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు కార్యకలాపాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియ తదితర అంశాలపై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావ రణంలో జరిగేలా పోలింగ్ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాల మేరకు పోలింగ్ రోజున సిబ్బంది అప్రమత్తతో వ్యవహరించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాల న్నారు. పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ప్రణాళిక ప్రకారం సిబ్బంది పని చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లిబరేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రజలకు అభివాదం చేస్తున్న నాయకులు

సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గురువారం లిబరేషన్ కాకినాడ ఎంపీ అభ్యర్థి బుగతా బంగార్రాజు, ప్రత్తిపాడు అసెంబ్లీ అభ్యర్థి ఏగుపాటి అర్జున రావులను గెలిపించాలని కోరుతూ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి పాల్గొని మాట్లాడారు. బూర్జువా, మతోన్మాద పార్టీలను ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. బూర్జువాచ మతోన్మాద పార్టీలతో భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు పెనుముప్పు పొంచి ఉందన్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలి అధికార, ధనదాహంతో కొనసాగుతున్న పార్టీలను సాగనంపకపోతే బడుగుబలహీన వర్గాలు, మైనార్టీ ప్రజలు మరిన్ని ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మూడు నక్షత్రాల గుర్తుకు ఓటు వేసి తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున లిబరేషన్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దాట్ల, గంటి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రచారంలో దాట్ల, హరీష్‌మాధూర్

మండలంలోని కోరంగి పంచాయతీ చిన బొడ్డు, పెదబొడ్డు వెంకట య్యపాలెం, చొల్లంగి గ్రామాల్లో టిడిపి ముమ్మి డివరం నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు, టిడిపి అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్‌మాధూర్ విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి హరీష్ మాధూర్ పలువురు వృద్ధులను కలుసుకుని అమ్మా నేను బాలయోగి బిడ్డను ఆశీర్వదించండి అంటూ వారి ఆశిస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, నాయకులు గుత్తుల సాయి, వాడ్రేవు వీరబాబు, వైదాడి శ్రీనివాస్, బూరిబాబు, గంగ సూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, రాయుడు గంగాధర్, పాల్గొన్నారు.

జనసేన నాయకులతో మాట్లాడుతున్న శివన్నారాయణ

కుడుపూడికి జనసేన ఆహ్వానం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఇటీవల వైసిపికి, ఎఎంసి ఛైర్మన్ పదవికి రాజీనామా చేసిన కుడిపూడి శివన్నారాయణను తమ పార్టీలోకి రావాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. గురువారం పత్తిగొందిలోని శివన్నారాయణ నివాసానికి చేరుకున్న నియోజక వర్గ జనసేన నాయకులు ఆయనను కలుసుకుని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివన్నారాయణ జనసేన చేరేం దుకు సుముఖత వ్యక్తం చేశారు. శుక్రవారం కాకినాడలో జరిగే పవన్ కళ్యాణ్ సభలో తాను జనసేనలో చేరుతున్నానని, ఆ సభకు అభిమానులంతా తరలిరావాలని శివన్నారాయణ పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజవర్గానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న చినరాజప్ప

సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు

ప్రజాశక్తి - పెద్దాపురం

టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలందరికీ మేలు జరుగుతుందని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గురువారం మండలంలోని కొండపల్లి గ్రామంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో దుష్ట పాలనను అంతమొందించి ప్రజలకు మెరుగైన పాలన అందించడం ఎన్‌డిఎ కూటమితోనే సాధ్యమన్నారు. ప్రజలం దరూ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి, పెద్దాపురం నియోజకవర్గ ఎన్నికల పరిశీల కులు బోళ్ల వెంకటరమణ, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యం

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

ప్రచారం నిర్వహిస్తున్న పళ్లంరాజు, సత్యానందరావు

కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వస్తేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యమని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఎంఎం.పల్లంరాజు అన్నారు. గురువారం కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పిఠాపురం నియోజకవర్గ అభ్యర్థి సత్యానందరావుతో కలిసి రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన పోవాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రావాలన్నారు. మతతత్వ పార్టీలకు ఓట్లు వేస్తే మనుగడ సాగించడం కష్టమన్నారు. అధికారం చేపట్టిన తర్వాత వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు చొప్పున పింఛన్‌ను అందిస్తామన్నారు. అనేక సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ధి చేకూరేలా మేనిఫెస్టోను రూపొందించామని తెలిపారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఓటర్ల ఆలోచించి ఓట్లు వేయాలని, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు పుల్లగా రాజు, ఎం.నారయ్యకాపు, డాక్టర్ హరినాథ్, జాగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డబ్బుతో మభ్యపెడుతున్న వైసిపి, టిడిపి

ప్రజాశక్తి - జగ్గంపేట

ఈ నెల 13న జరుగుతున్న ఎన్నికల్లో ఓట్ల కోసం అధికార, ప్రధాన ప్రతిపక్షం ఓటర్లను డబ్బుతో మభ్యపెడు తున్నాయని బిఎస్‌పి జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి జుత్తుక నాగేశ్వ రావు అన్నారు. గురువారం ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం అనేక మంది అధికారులను, సిబ్బందిని నియమించిందన్నారు. అయితే అధికార, ప్రధాన ప్రతిపక్షానికి చెందిన అభ్యర్థుల గెలుపు కోసం పెద్దఎత్తున ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదును పంపిణీ యధేచ్ఛగా జరుగుతున్నా సంబంధిత అధికార యంత్రాంగం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఓటర్ స్లిప్‌ను ఇచ్చే పేరుతో ఓటర్లను కలుస్తున్న వైసిపి, టిడిపి నాయకులు వాటితోపాటు, రూ.1000, రూ.2000 చొప్పున ఓటర్లకు అందిస్తూ ఎన్నికల నిబంధనలను తుంగలో తక్కుతున్నారని అన్నారు. డబ్బు పంపిణీని అరికట్టడంలో ఎన్నికల అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు.

వరుపుల సుబ్బారావు ప్రచారం

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎన్ఎన్.పట్నం, ఎల్ఆర్.పాలెం గ్రామాల్లో వైసిపి అభ్యర్థి వరుపుల సుబ్బారావు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తనకు ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగంపల్లి వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి తిరుమల రాయలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికి ఇక రెండు రోజులే...

ప్రజాశక్తి - సామర్లకోట

కేంద్ర బలగాలకు సూచనలు ఇస్తున్న సిఐ సురేష్

సార్వత్రిక ఎన్నికల సమరానికి కౌంట్ డౌన్ దగ్గర పడుతోంది. ప్రచార పర్వం ముగిసేందుకు ఇక కేవలం రెండు రోజులు మాత్రమే గడువు ఉండ టంతో ఆయా పార్టీల ప్రచారాలు పోటాపోటీగా కొనసాగుతు న్నాయి. అయితే ప్రచార ఘట్టం ముగింపు సమయాల్లో ప్రచా రాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనకు తావులేకుండా పోలీస్ స్పెషల్ ఫోర్స్ బృందాలను పోలీస్ శాఖ ప్రచారాల తోపాటు ఏర్పాటు చేసింది. శనివారం సాయంత్రం వరకూ ఈ బృందాలు ప్రచారాల వెంట ఉంటారని స్థానిక సిఐ సురేష్ తెలిపారు. ఎన్నికల ప్రచారానికి కేవలం రెండు రోజులు మాత్రమే గడువు ఉండటంతో ప్రధాన పార్టీలు టిడిపి, వైసిపి అభ్యర్థులు నిమ్మకాయల చినరాజప్ప, దవులూరి దొరబాబు క్షణం తీరిక లేకుండా ప్రతి నిమిషాన్ని అమూల్యంగా భావించి నియోజకవర్గంలో ప్రచా రాన్ని సాగిస్తున్నారు. గంటకో గ్రామం, పూటకో మండలం చొప్పున ఎన్నికల ప్రచారాలను చేపడు తున్నారు. శనివారం సాయం త్రంతో ప్రచార గడువు ముగియ నుండగా అభ్యర్థులు వారి కుటుంబ సభ్యు లను సయితం ప్రచారాల్లో ఉంచి ముందుకు సాగుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర స్వతంత్ర అభ్యర్థులు వారి ప్రచారాలను వేగవంతం చేశారు.

సమ్మర్ క్యాంపులో వివిధ అంశాలపై శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు 3వ రోజు గురువారం వివిధ అంశాలపై బాలలకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా శిబిరంలో డ్రాయింగ్, చిత్రలేఖనంపై శ్యాం కుమార్ శిక్షణ ఇచ్చారు. క్రాఫ్ట్ అంశాలపై రేవతి, అన్నపూర్ణ శిక్షణ ఇచ్చారు. జెవివి రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ వర్మ ఫన్ గణితంలో శిక్షణ ఇచ్చారు. ఈ సమ్మర్ క్యాంపు అంశాలలో బాలలందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుద్దా శ్రీనివాస్, కూనిరెడ్డి అరుణ, దారపురెడ్డి కృష్ణ, సత్య, మణికంఠ, ధరణి, నాని, సాయి, బంగారం, అమృత, నమ్రత, మంజుల, ఐశ్వర్య, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఫన్ గణితం పై శిక్షణ ఇస్తున్న ప్రసాద్ వర్మ

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September court in WP (Civil) No 536 of 2011 (Public Interest & ors Vs Union of India)

Name and Address of candidate: I Balepalli Muralidhar Son of Late Venkateswara Rao Aged 61 years, resident of Old D No 1-319/3, New D No 102-2-632, Bommuru, Rajamahendravaram Rural

Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS**
Name of Elections : **GENERAL ASSEMBLY ELECTIONS 2024**
Name of constituency : **51-RAJAHMUNDRY RURAL**

I, **BALEPALLI MURALIDHAR** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal cases

Sl No	Pending Criminal cases			Details about cases conviction for criminal offences	
	Name of Court	Case No and Status of Case	Section(s) of Acts Concerned and brief description of offence(s)	Name of court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	VI ADDITIONAL JUDICIAL FIRST CLASS MAGISTRATE WHICH WAS TRANSFERRED TO SC ST COURT CUM X ADDITIONAL DISTRICT JUDGE AS PER ORDERS IN TRANSFER CRLMP NO 11 OF 2023	CC NO 1614 of 2020 in Cr NO 416 of 2019	324 read with 34 IPC	NIL	Nil

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

BALEPALLI MURALIDHAR
Indian National Congress, 51-Rajahmundry Rural

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September court in WP (Civil) No 536 of 2011 (Public Interest & ors Vs Union of India)

Name and Address of candidate: BODA L VENKATA PRASANNA
Name of Political Party: INDAN NATIONAL CONGRESS
Name of Election: General Assembly Elections 2024
Name of Constituency: 50 – Rajahmundry City - AC

I Boda L Venkata Prasanna , s/o Boda Amarnath, aged 36 years, resident of D NO 81-33-8/3, Flat No C2, Nekkanti Heights, Walkers Park, Venkateswara Nagar, Rajahmundry City , a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl No	Pending Criminal cases			Details about cases conviction for criminal offences	
	Name of Court	Case No and Status of Case	Section(s) of Acts Concerned and brief description of offence(s)	Name of court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	IX Additional District Judge, Rajahmundry Cr No 237 of 2024	Crl Appeal No 147/2023 Appeal pending III Town PS registered on 24-04-2024 Vth Addl JFCM, Rajahmundry	138 and 142 NI Act 323 IPC	C C No1528 of 2018 II Additional JFCM, Rajahmundry 06-03-2023	06-03-2023 6 months simple imprisonment and fine

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

BODA L VENKATA PRASANNA
Indian National Congress, 50-Rajahmundry City -AC

మంచి చేసే వారికి ఓటేయండి

ప్రజాశక్తి - సామర్లకోట

పోలింగ్ సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో నియోజక వర్గ ఓటర్లు మరోసారి ఆలోచించి సరైన పార్టీకి ఓటెయ్యాలని పెద్దాపురం నియోజక వర్గ కూటమి అభ్యర్థి , సిట్టింగ్ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప కోరారు. సామర్లకోట పట్టణంలో 5, 7 వార్డుల్లో గురువారం సాయంత్రం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. వార్డులో పర్యటించిన రాజప్పకు ప్రజలు హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరలా వైసిపి అధికారం లోకి వస్తే రాష్ట్ర ప్రజల పరిస్థితి దారుణంగా మారుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలంతా ఎంతో ప్రయోజనం పొందుతారన్నారు. కాబట్టి ఓటు వేసేముందు ఒక్కసారి ఆలోచించాలని ఆయన కోరారు. కాగా పెద్దాపురం నియోజక వర్గంలో తమ ప్రచారం దాదాపుగా పూర్తి చేశామన్నారు. గత అయిదేళ్ళల్లో ఇన్‌ఛార్జ్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. గతంలో రూ.100 కోట్లతో టిడిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని నియోజక వర్గ ప్రజలు గుర్తుపెట్టుకుని తనను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు విత్తనాల వెంకటరమణ, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్, ముత్యం రాజబాబు, బలుసు వాసు, శెట్టిబత్తుల దుర్గ, అందుగుల జార్జి చక్రవర్తి, పిట్టా జానకి, పెంకే వెంకట లక్ష్మి, కాపవరపు కుమార్, నిమ్మకాయల కిరణ్, పాల్గొన్నారు.

ఓటర్లతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చినరాజప్ప

బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ మల్లాది విష్ణు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

సీఎం జగన్ బ్రాహ్మణ పక్షపాతని బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, మాజీ ఎంఎల్ఎ మల్లాది విష్ణు అన్నారు. గురువారం కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు నివాసంలో ఆయన బ్రాహ్మణ ఆత్మీయ బ్రాహ్మణ సమావేశం జరిగింది. బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ పికె.రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణ సొసైటీ ద్వారా బ్రాహ్మణ సామాజికవర్గానికి వ్యక్తిగత, గ్రూపు రుణాలు ఇవ్వడం జరుగుతోందని అన్నారు. అర్చకులకు వంశపారంపర్య హక్కులు కల్పించి పదవి విరమణ తొలగించడం జరిగిందని వివరించారు. వారికి ఓపిక ఉన్నంత కాలం అర్చకత్వం చేసుకునే వెసులుబాటును కల్పించారని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా బ్రాహ్మణులు సొసైటీ పేరిట బ్రాహ్మణ బ్యాంకు ఏర్పాటు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వంకి దక్కిందన్నారు .వైసిపి ఐదేళ్ల పాలనలో రూ.784 కోట్లను బ్రాహ్మణ సంక్షేమం కోసం వెచ్చించడం జరిగిందని, టిడిపి హయంలో కేవలం రూ.260 కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా గరుడ పథకంలో మృతిచెందిన కుటుంబాలకు రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. బ్రాహ్మణులు ఏకతాటి పైకి వచ్చి వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘాల నాయకులు కందాల కనకదుర్గ, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

యనమల దివ్య విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - కోటనందూరు

టిడిపి తుని నియోజకవర్గ అభ్యర్థి యనమల దివ్య గురువారం తుని పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే జనసేన కాకినాడ పార్లమెంటు అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఓటర్లకు వివరించారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత అమలు చేసే పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ రాజా అశోక్‌బాబు, ఇనిగంటి సత్యనారాయణ, అంకమరెడ్డి రమేష్, కొయ్య శ్రీను, సోడిశెట్టి గణేష్, యనమల రాజేష్, మల్ల గణేష్, నార్ల రత్నాజీ తదితరులు పాల్గొన్నారు.

యనమల దివ్యతో కలిసి ప్రచారం చేస్తున్న మాజీ ఎంఎల్ఎ రాజా అశోక్‌బాబు

చెక్ పోస్టులు తనిఖీ చేసిన ఆర్ఒ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం అసెంబ్లీ పరిధిలో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్‌లను గురువారం రిటర్నింగ్ అధికారి జె.సీతారామారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఎస్‌టి 6, 7, 9 బృందాలకు సంబంధించిన పెద్ద బ్రహ్మ దేవం, వడ్లమూరు, ఉండూరు చెక్ పోస్ట్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటివరకు తనిఖీ చేసిన చేసిన వాహనాలు, పట్టుబడిన సామగ్రి, నగదు, వస్తువులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు వాహనాలను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు.

చెక్‌పోస్టు వద్ద రికార్డులను పరిశీలిస్తున్న ఆర్ఒ సీతారామారావు

కమీషన్ కోసమే భరత్ ఆరాటం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కమీషన్ల కోసం మార్గాని భరత్ రామ్ తాపత్రయం పడితే... ప్రజల కష్టాలు తెలుసుకుని వారి సమస్యలు పరిష్కరించేందుకు తాము కృషి చేశామని టిడిపి రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. తిలక్ రోడ్డులోని తన ఎన్నికల ప్రచార శిబిరంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మార్గాని భరత్ రామ్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భరత్ రామ్ చేసిన అభివృద్ధి చూసి జబర్‌దస్త్ కామెడియన్లు కామెడీ చేస్తున్నారన్నారు. అతను చేసిన అనాలోచిత పనులు... నేను ఇంత అభివృద్ధి చేసేశానా అంటూ చెప్పుకోవడం చూసి అందరూ సెటైర్లు వేస్తున్నారన్నారు. ఎండాకాలంలో కురిసిన అరగంట వర్షానికే నగరం జలదిగ్బంధం అయ్యిందన్నారు. భరత్ రామ్ తనను ఎంఎల్‌ఎగా గెలుపిస్తే రాజమహేంద్రవరంను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకువెళతానంటే ప్రజలంతా ఏదో అనుకున్నారని, ఇలా నగరాన్ని నీట ముంచేస్తాడనుకోలేదని ప్రజలకు ఇప్పుడే అర్థమయ్యిందన్నారు. నెక్ట్స్ లెవెల్ అంటే ద్విచక్ర వాహనాలు, కార్లు కొట్టుకుపోవడమేనా భరత్ రామ్ అంటూ ఎద్దేవా చేశారు. అరగంట కురిసిన వర్షానికే నగరంలో రోడ్లు, వీధులన్నీ గంటల జలదిగ్బంధంలో ఉండిపోయాయని, ఆర్‌టిసి బస్సులోని ప్రయాణికులను ఎమర్జెన్సీ విండ్లోంచి బయటకు దించి బస్సును తాడుతో లాగాల్సిన పరిస్థితికి నగరాన్ని భరత్ రామ్ తీసుకువచ్చాడన్నారు. దుబాయ్‌లో వర్షాలు వచ్చి అక్కడి పరిస్థితులను ప్రస్తావించిన కొంతమందికి అక్కడి పరిస్థితులు వేరు ఇక్కడి పరిస్థితులు వేరంటూ ఆదిరెడ్డి శ్రీనివాస్ చురకలంటించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో వర్షాలు వచ్చాయని, కానీ రాజమహేంద్రవరంలో జరిగినట్టు ఎక్కడా జరగలేదన్నారు. ఒక వైపు డివైడర్లు కట్టేస్తున్నారు... మరో వైపు ఫుట్ పాత్ ఎత్తు పెంచేస్తున్నారు వర్షపు నీటి అవుట్ లెట్ లేకుండా చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయని తాము ముందునుంచి మేము చెబుతూనే ఉన్నామని, తాము చెప్పినట్టే జరిగిందన్నారు. భరత్ రామ్ 25 శాతం కమీషన్ కారణంగా నగరం నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. హ్యాపీ స్ట్రీట్, ఈట్ స్ట్రీట్‌తో పాటు వాటర్ స్ట్రీట్స్‌ను కూడా భరత్ రామ్ తీసుకువచ్చాడని మండిపడ్డారు. నగరంలో జరిగిన నష్టానికి భరత్ రామ్, అధికార యంత్రాంగం బాధ్యత వహించాలన్నారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్ కోసమే కంబాలచెరువు, ఆర్యాపురం చెవురులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాగా రెండు రోజుల క్రితం కురిసిన వర్షం కారణంగా 25 డివిజన్‌లో చిన్ని అనే వ్యాపారి 5 ఏళ్ల కష్టం రూ.70 లక్షల నష్టపోయాడని దీనికి కారణంగా భరత్ రామ్ అనాలోచితంగా చేసిన రోడ్డు, డ్రైనేజీ నిర్మాణమే అని అన్నారు. 16 ఏళ్లు తాము పదవుల్లో ఉన్నా రాజమహేంద్రవరం ఎప్పుడూ నీట మునగలేదన్నారు. తమ హయాంలో చేసిన పనులన్నీ చాలా ప్రణాళికాబద్ధంగా చేశామన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అవగాహన లేని వ్యక్తులు మనకు ప్రజా ప్రతినిధులుగా వద్దని ప్రజలే అంటున్నారన్నారు. ఈ సమావేశంలో నగర టిడిపి ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకీరామయ్య, ఉమా మార్కండేయస్వామి ఆలయం మాజీ ఛైర్మన్ యిన్నమూరి దీపు, నగర ఎస్‌సి సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు, కనకాల రాజా, ముసిని బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి అభ్యర్థి ఆదిరెడ్డి వాసు

మీ సేవ చేసుకునే భాగ్యం కల్పించండి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

తనను ఆదరించి... దీవించి మీ సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని మంత్రి, వైసిపి రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ ఓటర్లను కోరారు. గురువారం రాత్రి ఆయన పిడింగొయ్యి పంచాయతీ పరిధిలోని బుచ్చయ్య నగర్, కవలగొయ్యి, పిడింగొయ్యి చెరువు గట్టు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు ఆయా గ్రామాల్లోని ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలనతో ప్రజల హృదయాలలో జగనన్న నిలిచిపోయారన్నారు. చంద్రబాబు నోరు విప్పితే అన్నీ అబద్ధాలు, మోసాలేనని.. ఈ ఎన్నికలలో ప్రజలు అప్రమత్తంగా ఉండి ఓటు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. మాయల గారడీ, అమలుకు ఆచరణ సాధ్యం కానీ వాగ్దానాలతో చంద్రబాబు అండ్ కో బ్యాచ్ ప్రజల ముందుకు వస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని ఏకమైనా, వారెన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా మళ్ళీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చందన నాగేశ్వర్ రేలంగి సత్యనారాయణ, బోప్పన సుబ్బారావు, జాజుల శ్రీను, కండ్రేల్లి సత్తిబాబు, వీర రాఘవరెడ్డి, ,కడలి రాంబాబు, సుందరపల్లి అనిల్, వేముల యేసుబాబు, మద్దిల రమణ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

రెండు గ్రూపుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి - రౌతులపూడి

మంగళవారంలోని శృంగవరం గ్రామంలో గురువారం రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బడే కొండబాబుకు, మద్దెల శివనాగు, నడిపల్లి శీను గ్రూపుల మధ్య వివాదం చోటు చేసుకుంది. మాట మాట పెరిగి కొట్లాటకు దారితీసింది. ఈ సంఘటనలో బడే కొండబాబు తీవ్రగాయాల పాలయ్యాడు. ఆతనిని రౌతులపూడి ప్రభుత్వాసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. మద్దెల శివనాగు, నడిపల్లి శ్రీనుకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ వివాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శిక్షణ డిఎస్‌పి ఈశ్వర సాయి యశ్వంత్ వెల్లడించారు.

సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - యానాం

చమురు కార్యకలాపాలు నిర్వహిస్తున్న రిలయన్స్ సంస్థ నుంచి తమ గ్రామ అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులివ్వాలని దరియాలతిప్ప గ్రామ పెద్దలు సబ్బతి శ్రీనివాసరావు, కమిడి బాలయోగి, గిడ్ల వెంకన్న, దాసరి బుజ్జి కోరారు. గురువారం వారు ఓ ప్రకటనను విడుదల చేశారు. 2003 నుంచి చమురు కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, ప్రక్కనే ఉన్న తమ గ్రామానికి ఎటువంటి సహాయ సహకారాలు అందడం లేదన్నారు. దరియాలతిప్ప నిరుద్యోగ యువతీ, యువకులను ఉపాధి కల్పించాలని, ప్రతి రేషన్ కార్డుకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి పోరాటం తప్పదన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామానికి చెందిన పలువురు మండల టిడిపి అధ్యక్షుడు పోతుల మోహనరావు, గ్రామ అధ్యక్షుడు వెలమాటి కాశి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వీరికి టిడిపి జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఎన్నికలకు కొద్ది రోజులు మాత్రమే సమయం ఉందని, ఈ సమయంలో కూడా వైసిపికి చెందిన వారు టిడిపిలో చేరుతున్నారంటే ఆ పార్టీపై వ్యతిరేకత ఎంత ఉందో అర్థం అవుతుందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కూటమి బలపర్చిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి రాజు, దొమ్మ శ్రీను, సుంకవల్లి రమేష్ లంజపల్లి రామకృష్ణ, యాదవ సంఘం యూత్ సభ్యులు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ

అన్నవరంలో వరుపుల రోడ్‌షో

వరుపులకు హారతులు ఇస్తున్న మహిళలు

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరంలో సర్పంచ్ ఎస్.కుమార్ రాజా ఆధ్వర్యంలో ఎంపిపి పర్వత రాజబాబుతో కలిసి వైసిపి ప్రత్తిపాడు వరుపుల సుబ్బారావు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ జగన్ అందించిన సంక్షేమ పథకాలు నిరం తరంగా కొనసాగడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ రోడ్ షో స్థానిక సాక్షి గణపతి గుడి వద్ద నుంచి మెయిన్ రోడ్డు మీదుగా కొత్తపేట, రైల్వే స్టేషన్ రహదారి చివరి వరకు సాగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సింగపల్లి రాము, దడాల సతీష్, బలువు రాంబాబు, కొండపల్లి అప్పారావు, బొబ్బిలి వెంకన్నబాబు, కొల్లు చిన్న, సరమర్ల మధుబాబు, ఈరంకి ఉదయ్, అరిగెల దొర, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు సీల్ వేస్తున్న అధికారులు

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తి

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేటలో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గురువారంతో ముగిసింది. ఎన్నికల విధులు నిర్వహించి ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియాను గత ఆరు రోజుల పాటు నిర్వహించారు. మూడు రోజులపాటు జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించగా, మరో మూడు రోజులు జగ్గంపేట తాహాశీల్దార్ కార్యాలయంలో ఓటింగ్ జరిపారు. నియోజకవర్గంలోని ఎన్నికల విధులు నిర్వహించే పిఒ, ఎపిఒ, ఒపిలతోపాటు, వివిధ శాఖల ఉద్యోగులు 1131 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ తమ ఓటును వినియోగించుకున్నారని నియోజవర్గ రిటర్నింగ్ అధికారి ఎం శ్రీనివాసరావు తెలిపారు.

రోడ్డు షో నిర్వహిస్తున్న అర్బన్ అభ్యర్థి ఆదిరెడ్డి వాసు

నగరంలో విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

టిడిపి రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) నగరంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా 3, 4, 5, 9, 10, 11 డివిజన్లలో ఆయా డివిజన్ల మాజీ కార్పొరేటర్లు, ఇన్‌ఛార్జిలు తదితరులతో కలిసి గురువారం రోడ్ షో నిర్వహించారు. పువ్వుల వర్షంతో ఆయా డివిజన్ల ప్రజలు, హారతులతో మహిళలు స్వాగతం పలుకగా వారందరికీ ఆదిరెడ్డి శ్రీనివాస్ అభివాదం చేసుకుంటూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎంఎల్‌ఎగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా క్షేమాన్ని కోరుకునే వారికి, ప్రణాళికా బద్ధంగా నగరాన్ని అభివృద్ధి చేసే వారికి త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓట్లు వేసి విజయం చేకూర్చాలని కోరారు. అధికార దురహంకారంతో మార్గాని భరత్ రామ్ చేసిన పనుల కారణంగా ప్రజాధనం దుర్వినియోగం కావడంతో పాటు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలకు జరిగిన మేలు ఏమిలేదన్నారు. దోచుకో... దాచుకో నినాదంతో జగన్ పాలన కొనసాగిందని మండిపడ్డారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమ పాలన అందిస్తామన్నారు. గోదావరి ప్రక్షాళన కోసం కేంద్రం నిధులు కేటాయిస్తే ఏం చేశారని ప్రశ్నించారు. వైసిపి పాలనలో పెరిగిపోయిన బ్లేడ్ బ్యాచ్... గంజాయి బ్యాచ్‌ల కారణంగా రాత్రి 7 గంటలకే బయట తిరగలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజీ కార్పొరేటర్లు, ఇన్‌ఛార్జిలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో యువకుని మృతి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

కాకినాడ రూరల్ పండూరు గ్రామంలో తాగునీటి చెరువులో జారిపడి యువకుడు గురువారం మృతి చెందాడు. కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామానికి చెందిన సిద్ధి దుర్గాప్రసాద్ (38) కొన్ని సంవత్సరాలుగా పండూరు తాగునీటి స్కీంలో పని చేస్తున్నాడు. రోజు పనికి వెళ్లే విధంగా గురువారం ఉదయం నాలుగు గంటలకు వాటర్ స్కీమ్ చేరుకుని విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారడంతో చెరువులో పడి మృతి చెందాడు. మృతదేహాన్ని తీసేందుకు నామానికి చెందిన మత్స్యకారులు సంఘటన స్థలానికి చేరుకుని చెరువులో వలవేసి మృతదేహాన్ని వెలికి తీశారు. దీనిపై తిమ్మాపురం ఎస్ఐ రవీంద్రబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అన్ని పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాల కల్పన

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో సెక్టార్ అధికారులు అవసరమైన సదుపాయాలు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ ఆదేశించారు. గురువారం ఆర్‌డిఒ కార్యాలయంలో సెక్టార్, సిస్టెంట్ సెక్టార్, రూట్ అధికారులు, ఎఫ్ఎస్‌టి బృందాలు, ఇతర ఎన్నికల సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలింగ్ సామగ్రి పంపిణీ, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. 13న జరిగే పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా సెక్టార్ అధికారులు కృషి చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది అప్రమత్తతతో ఓటింగ్ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన ఆర్‌డిఒ కార్యాలయంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఆయన స్థానిక లూథరన్ పాఠశాలలో జరుగుతున్న ఎపిఒ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి జె.సీతారామారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ నివాస్

ఒకే పేరున్న ముగ్గురు పోటీ

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల పేర్లు, కేటాయించిన గుర్తులతో గందరగోళం పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒకే పేరుతో ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరి పేర్లు వరుసగా రావడం, అన్ని గుర్తులు ఒకేలా పోలి ఉండడం దీనికి కారణం. నియోజకవర్గంలో బత్తుల బలరామకష్ణ (తండ్రి గంగారావు) జనసేన అభ్యర్థిగా గాజు గ్లాసు గుర్తుపై పోటీ చేస్తున్నారు. బత్తుల బలరామకష్ణ (తండ్రి రామారావు) జాతీయ జనసేన పార్టీ తరుపున ఎన్నికల గుర్తు పెన్ స్టాండ్, బత్తుల బలరామకష్ణ (తండ్రి శ్రీనివాసరావు) నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరుపున బకెట్ గుర్తుపై పోటీ చేస్తున్నారు. ఒకే పేరు ఉన్న ముగ్గురు అభ్యర్థులు పోటీ చేయడం చర్చనీయమైంది. గుర్తులు ఇంచుమించు ఒకే విధంగా పోలి ఉండడం ఓటర్లు అయోమయంలో పడే అవకాశం ఉంది. ఓటరు పోలింగ్ బూత్‌ల వద్ద లైన్‌ల్లో నిలబడి పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలు ఇవిఎంలో పూర్తిగా పరిశీలించి ఓటు హక్కు వినియోగించుకోవడానికి సుమారు ఒక నిమిషం సమయం పడుతుంది. ఇలా ఓటు హక్కు వినియోగించుకున్న వారి సంఖ్య చాలా తక్కువ ఉంటుంది. పోలింగ్ బూతులోకి వెళ్ళిన వెంటనే ఓటరు చదువుకున్న వారు అయితే అభ్యర్థి పేరు, నిరక్ష్యరాస్యులు అయితే అభ్యర్థులకు కేటాయించిన గుర్తు చూసి కేవలం ఐదు సెకండ్లలో ఓటు హక్కును వినియోగించుకుంటారు. ఈ ఐదు సెకండ్ల సమయం చాలా విలువైంది. ఈ సమయాన్ని గెలుపునకు అనువుగా మలుచుకంటున్నాయి ప్రత్యర్థి రాజకీయ పార్టీలు. పోలింగ్ బూతుల్లో ఓటరు ఇవిఎమ్ చూసిన వెంటనే ఒకే పేరు ముగ్గురు అభ్యర్థులు వారికి కేటాయించిన గుర్తులను చూసి ఇబ్బంది కంగారులో ఏదో ఒకదానిపై ఓటు వేసే అవకాసం ఉంది. ఈ నేపథ్యంలో సుమారుగా ఐదు నుండి పది శాతం ఓట్లు పెన్ స్టాండ్, బకెట్ గుర్తుకు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. నియోజకవర్గంలో అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రగా ఉండడంతో ఐదు, పది శాతం ఓట్లు కీలకం కానున్నాయి. ఇది జనసేన పార్టీ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణపై ప్రభావం చూపుతుందని అంటున్నారు.

కలవలపల్లి గ్రామంలో ఓటర్లకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలోని కలవలపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం కొవ్వూరు రూరల్ సిఐ ఎం.శ్రీనివాసరావు, చాగల్లు ఎస్ఐ పేరూరి నాగరాజు ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహనా సదస్సును నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఓటర్లు చేయగూడని పనులను వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని సూచించారు. అందరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు. ప్రలోభాలకు గురిచేసినట్టు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September court in WP (Civil) No 536 of 2011 (Public Interest & ors Vs Union of India)

Name and Address of candidate: **MAROTHI VEERA VENKATA GANESWARA RAO (V V GANESWARA RAO MAROTHI) Father name (late) Raja Babu, aged 48 years, resident of 6-67/1, Balabhadrapuram(v) jaggampeta mandal**

Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS**

Name of Election: General Assembly Elections 2024

Name of Constituency: 52- Jaggampeta

I, **MAROTHI VEERA VENKATA GANESWARA RAO (VV GANESWARA RAO MAROTHI)** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal cases

Sl No	Pending Criminal cases			Details about cases conviction for criminal offences	
	Name of Court	Case No and Status of Case	Section(s) of Acts Concerned and brief description of offence(s)	Name of court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	C C No 1342 of 2023 , Principal Junior Civil Judge cum Judicial First Class Magistrate, Peddapuram	CC No 1342 of 2023	341 and 34 IPC	NIL	Nil

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

MAROTHI VEERA VENKATA GANESWARA RAO (VV GANESWARA RAO MAROTHI)
Indian National Congress, 52-Jaggampeta

Format C-I

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **ANAND KUMAR BARRE** 67-4-6/1, Subbarao Nagar, Rajahmundry, E.G.Dist., AP

Name of political party : **Independent**

Name of Election: **G eneral Assembly Election - 2024**

Name of Constituency : **49 - Rajanagaram Constituency**

I **ANAND KUMAR BARRE** a candidate for the above mentioned“election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

S.No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned brief description of offence(s)
1.	**IV Judicial First Class Magistrate Court, Rajamahen-dravaram**	**Case Number Not Allotted**	**Under Investi-gation**	**341, 506 r/w 34 IPC IPC 341-wrongful restraint IPC - 506 - Criminal Intimidation**

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
NOT APPLICABLE			

ANNEXURE 27

(CHAPTER 3, PARA 3.5)

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of address of candidate : **Kota Srinivasa Rao,** S/o. Satyanarayna, D.No. 7-2-30/2, Ramachandrapuram Town & Mandal, Dr. B.R.Ambedkar Konaseema Dist.,

Name of political Party : **INDIAN NATIONAL CONGRESS PARTY**
(Independent candidates should write “Independent” here)

Name of Election : **GENERAL ELECTIONS, 2024**

* Name of Constituency : **42-RAMACHANDRAPURAM ASSEMBLY CONSTITUENCY**

I, **KOTA SRINIVASA RAO,** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about may criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and Status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Assistant Sessions Judge Court Ramachandrapuram	436/2023, Pending 307, 324 R/W IPC	Attempt to Murder & Voluntarily causing hurt by dangerous weapons or means

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

K.SRINIVASA RAO
Indian National Congress Party
Ramachandrapuram, Assembly

FORMAT C-1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **PANTAM VENKATESWARA RAO**

Name of political party: **JANASENA PARTY**

(Independent candidates should write "~~Independent~~" here)

Name of Election: **38-KAKINADA RURAL ASSEMBLY CONSTITUENCY**

I, PANTAM VENKATESWARA RAO [name of candidate], a candidate for the above mentioned election; declare for public information the following details about my criminal antecedents:

S.NO	PENDING CRIMINAL CASES					DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES	
	NAME OF THE COURT	CASE NO. AND STATUS OF CASE		SECTION[S] OF ACTS CONCERNED AND BRIEF DESCRIPTION OF OFFENCE[S]		NAME OF COURT & DATE[S] OF ORDER[S]	DESCRIPTION OF OFFENCE[S] & PUNISHMENT IMPOSED.
1	NOT APPLICABLE	CRIME NO: 267 / 2024	41 [A] NOTICE ISSUED.	UNDER SECTIONS: 143, 452, 342, 506 R/W 149 I.P.C.	1] PUNISHMENT FOR DISOBEDIENCE TO ORDER DULY PROMULGATED BY PUBLIC SERVANT, 2] HOUSE TRESPASS AFTER PREPARATION FOR HURT OR ASSAULT OR WRONGFUL RESTRAINT. 3] PUNISHMENT FOR WRONGFUL RESTRAINT 4] WRONGFULLY CONFINING ANY PERSON 5] CRIMINAL INTIMIDATION	N.A	N.A
2	SPL MOBILE J.F.C.M. COURT, KAKINADA	CRIME NO: 378 / 2023	CHARGE SHEET NOT FILED UNDER INVESTIGATION	UNDER SECTIONS: 143, 341,188 I.P.C.	1] PUNISHMENT FOR DISOBEDIENCE TO ORDER DULY PROMULGATED BY PUBLIC SERVANT, 2] WRONGFULLY RESTRAINING ANY PERSON.	N.A	N.A
3	SPL MOBILE J.F.C.M.COURT ,KAKINADA	CRIME NO: 236 / 2023	NO CHARGE SHEET FILED UNDER INVESTIGATION	UNDER SECTIONS: 505, [1], / R/W 34 I.P.C. SECTION 37 OF IT ACT. CR.P.C.	1] STATEMENT CONDUCING TO PUBLIC MISCHIEF. 2] COMMON INTENTION	N.A	N.A
4	SPL MOBILE J.F.C.M. COURT KAKINADA	CRIME NO: 213 / 2022 MC. 181 / 2022	BOUND OVER AND CLOSED	UNDER SECTIONS: 151 CR.P.C.	KNOWINGLY JOINING OR CONTINUING IN ANY ASSEMBLY OF 5 OR MORE PERSONS AFTER IT HAS BEEN COMMENDED TO DISPERSE	N.A	N.A
5	4TH ADDL J.F.C.M. COURT, KAKINADA	CRIME NO: 58 / 2022 CC 2549/2022	CHARGE SHEET FILED ON Dt. 01-10-2022	UNDER SECTIONS: 143, 341, R/W 149 I.P.C.	1] DISOBEDIENCE TO ORDER DULY PROMULGATED BY PUBLIC SERVANT, 2] PUNISHMENT FOR WRONGFUL RESTRAINT 3] UNLAWFUL ASSEMBLY	N.A	N.A
6	SPL MOBILE J.F.C.M.COURT ,KAKINADA	CRIME NO: 226 / 2021 MC. 68 / 2021	BOUND OVER AND CLOSED ON Dt. 20-07-2021	UNDER SECTIONS: 151 CR.P.C.	KNOWINGLY JOINING OR CONTINUING IN ANY ASSEMBLY OF 5 OR MORE PERSONS AFTER IT HAS BEEN COMMENDED TO DISPERSE.	N.A	N.A
7	3RD ADDL J.F.C.M. COURT, KAKINADA	CRIME NO: 12 / 2020 CC. 1135 / 2021	CHARGE SHEET FILED ON Dt. 14-09-2021	UNDER SECTIONS : 147, 353 R/W. 149 I.P.C	1] PUNISHMENT FOR RIOTING 2] ASSAULT OR CRIMINAL FORCE TO DETER PUBLIC SERVANT FROM DISCHARGE OF HIS DUTY. 3] UNLAWFUL ASSEMBLY.	N.A	N.A
8	2ND ADDL J.F.C.M. COURT, KAKINADA	CRIME NO: 11 / 2020 CC 323 /2021	CHARGE SHEET FILED ON Dt. 21-01-2021	UNDER SECTIONS: 147, 323, 506, 354 & 384 R/W 149 I.P.C.	1] PUNISHMENT FOR RIOTING 2] ARMED WITH DEADLY WEAPON 3] VOLUNTARILY CAUSING HURT 4] TO DETER PUBLIC SERVANT FROM HIS DUTY 5] UNLAWFUL ASSEMBLY.	N.A	N.A
9	3RD ADDL J.F.C.M. COURT, KAKINADA	CRIME NO: 11 / 2020 CC. 1555 / 2021	CHARGE SHEET FILED ON Dt. 17-09-2021	UNDER SECTIONS: 147, 323, 506, 354 & 384 R/W 149 I.P.C.	1] PUNISHMENT FOR RIOTING 2] PUNISHMENT FOR VOLUNTARILY CAUSING HURT 3] CRIMINAL INTIMIDATION 4] ASSAULT OR CRIMINAL FORCE TO WOMAN WITH INTENT TO OUTRAGE HER MODESTY 5] PUNISHMENT FOR EXTORTION 6] UNLAWFUL ASSEMBLY.	N.A	N.A
10	2ND ADDL J.F.C.M. COURT, KAKINADA	CRIME NO: 10 / 2020 CC.1621 / 2021	CHARGE SHEET FILED ON Dt. 19-01-2021	UNDER SECTIONS : 147, 148, 323, 324, R/W 149 IPC	1] PUNISHMENT FOR RIOTING 2] ARMED WITH DEADLY WEAPON 3] PUNISHMENT FOR VOLUNTARILY CAUSING HURT 4] VOLUNTARILY CAUSING HURT WITH DANGEROUS WEAPONS OR MEANS. 5] UNLAWFUL ASSEMBLY.	N.A	N.A
11	2ND ADDL J.F.C.M. COURT, KAKINADA	CRIME NO: 9 / 2020 CC. 324 / 2021	POSTED FOR FRAMING OF CHARGES ON DT. 24-07-2024.	UNDER SECTIONS: 143, 188, 353, R/W 149 I.P.C.	PUNISHMENT FOR 1] DISOBEDIENCE TO ORDER DULY PROMULGATED BY PUBLIC SERVANT, 2] ASSAULT OR CRIMINAL FORCE TO DETER PUBLIC SERVANT FROM DISCHARGE OF HIS DUTY. 3] UNLAWFUL ASSEMBLY.	N.A	N.A
12	J.F.C.M. COURT PITHAPURAM	CRIME NO: 160 / 2018 MC. 40 / 2018	BOUND OVER AND CLOSED ON Dt. 14-03-2018	UNDER SECTIONS: 151 CR.P.C.	KNOWINGLY JOINING OR CONTINUING IN ANY ASSEMBLY OF 5 OR MORE PERSONS AFTER IT HAS BEEN COMMENDED TO DISPERSE.	N.A	N.A
13	4TH ADDL J.F.C.M. COURT, KAKINADA	CRIME NO: 95 / 2018 MC. 534/ 2018	REFERRED AS MISTAKE OF FACT AND CLOSED ON Dt. 30-06-2018	UNDER SECTIONS: 341, 500 I.P.C.	1] WRONGFULLY RESTRAINING ANY PERSON 2] PUNISHMENT FOR DEFAMATION	N.A	N.A
14	4TH ADDL J.F.C.M. COURT ,KAKINADA	CRIME NO: 70 / 2018 MC. 43 / 2018	BOUNDOVER AND CLOSED ON Dt. 22-03-2018	UNDER SECTIONS: 151 CR.P.C.	KNOWINGLY JOINING OR CONTINUING IN ANY ASSEMBLY OF 5 OR MORE PERSONS AFTER IT HAS BEEN COMMENDED TO DISPERSE.	N.A	N.A
15	J.F.C.M. COURT, AMALAPURAM	CRIME NO: 437 / 2018 CC 312 / 2019	CHARGE SHEET FILED SUMMONS PENDING	UNDER SECTIONS: 353 R/W 34 I.P.C.	1] ASSAULT OR CRIMINAL FORCE TO DETER PUBLIC SERVANT FROM DISCHARGE OF HIS DUTY. 2] OUT OF COMMON INTENTION	N.A	N.A
16	4TH ADDL J.F.C.M. COURT , KAKINADA	CRIME NO: 43 / 2018	MENTIONED AS AD AND CLOSED ON DT. 14-03-2018	UNDER SECTIONS: 151 CR.P.C.	KNOWINGLY JOINING OR CONTINUING IN ANY ASSEMBLY OF 5 OR MORE PERSONS AFTER IT HAS BEEN COMMENDED TO DISPERSE.	N.A	N.A
17	SPL MOBILE J.F.C.M. COURT , KAKINADA	CRIME NO: 253 / 2017 MC. 32 / 2017	BOUNDOVER AND CLOSED ON DT. 26-07-2017	UNDER SECTIONS: 151 CR.P.C.	KNOWINGLY JOINING OR CONTINUING IN ANY ASSEMBLY OF 5 OR MORE PERSONS AFTER IT HAS BEEN COMMENDED TO DISPERSE.	N.A	N.A
18	4TH ADDL J.F.C.M. COURT KAKINADA	CRIME NO: 17 / 2017 MC. 48 / 2017	CLOSED AS MISTAKE OF FACT ON Dt. 30-06-2018	UNDER SECTIONS: 151 CR.P.C.	KNOWINGLY JOINING OR CONTINUING IN ANY ASSEMBLY OF 5 OR MORE PERSONS AFTER IT HAS BEEN COMMENDED TO DISPERSE.	N.A	N.A
19	3RD ADDL J.F.C.M. COURT, KAKINADA	CRIME NO: 207 / 2016 MC. 51 / 2016	BOUND OVER Dt. 30-12-2016	UNDER SECTIONS: 151 CR.P.C.	KNOWINGLY JOINING OR CONTINUING IN ANY ASSEMBLY OF 5 OR MORE PERSONS AFTER IT HAS BEEN COMMENDED TO DISPERSE.	N.A	N.A
20	S.J.S.C.M. COURT BHIMAVARAM	CRIME NO: 163 / 2021	IN THIS ALL ACCUSED WERE CONVICTED U/S 252 CR.P.C. FOR FINE AMOUNT OF Rs. 500/-	UNDER SECTIONS 188, 269, 270, 271 R/W 34 I.P.C. 3 OF ED ACT 1897, AND 51 B OF DMA ACT 2005.	1] DISOBEDIENCE TO ORDER DULY PROMULGATED BY PUBLIC SERVANT. 2] NEGLIGENT ACT IS LIKELY TO SPREAD INFECTION OF DISEASE DANGEROUS TO LIFE. 3] MALIGNANT ACT LIKELY TO SPREAD INFECTION OF DISEASE DANGEROUS TO LIFE. 4] DISOBEDIENCE TO QUARANTINE RULE 5] PENALTY.—.ANY PERSON DISOBEYING ANY REGULATION OR ORDER MADE UNDER THIS ACT SHALL BE DEEMED TO HAVE COMMITTED AN OFFENCE 6] FAILURE OF AN OFFICER TO PERFORM THE DUTY UNDER THE ACT, WITHOUT A LAWFUL EXCUSE, ON CONVICTION CAN BE PUNISHABLE WITH A ONE-YEAR JAIL TERM OR FINE, OR WITH BOTH.	S.J.S.C.M. COURT BHIMAVARAM	IN THIS ALL ACCUSED WERE CONVICTED U/S 252 CR.P.C. FOR FINE AMOUNT OF Rs. 500/-

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

శివాజీకి స్వాగతం పలుకుతున్న నాయకులు

గజ్జరంలో సినీ నటుడు శివాజీ ప్రచారం

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని గజ్జరం గ్రామంలో సినీ నటుడు శివాజీ గురువారం ప్రచారం చేశారు. తొలుత గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రచారంలో పాల్గొన్నారు. శివాజీ నిరుద్యోగ సమస్య నిర్మూలనతో పాటు పరిశ్రమ స్థాపన జరగాలంటే అది కూటమితోనే సాధ్యమన్నారు. గ్రామానికి వచ్చిన ముప్పిడి వెంకటేశ్వరరావుకు సినీ యాక్టర్ శివాజీకి నాయకులు కాకర్ల వంశీ మద్దుకూరి అబ్బులు కొర్లపాటి లక్ష్మణరావు గన్నిన సత్తిబాబు బొకేలతో స్వాగతం పలికారు. వైసిపి నాయకుడు కొప్పాక గోపి తన అనుచరులతో యువ నాయకుడు అల్లూరి విక్రమాదిత్య సమక్షంలో టిడిపిలోకి చేరారు. గ్రామంలో జరిగిన ప్రచారంలో టిడిపి మిత్రపక్ష పార్టీల శ్రేణులు మోటారు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు.

భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో

వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - రాజమహేంద్రరం

స్థానిక ప్రభుత్వ అటానమస్ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహించనున్నట్టు ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర తెలిపారు. భౌతిక శాస్త్రం మౌలిక అంశాలపై వివిధ ప్రయోగాలపై ఈ శిబిరంలో అవగాహన కల్పిస్తారన్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన గురువారం కళాశాలలో ఆవిష్కరించారు. భౌతిక శాస్త్ర విభాగాధిపతి కోమల లక్ష్మి, అకడమిక్ సమన్వయకర్త డాక్టర్ సంజీవ్‌కుమార్ ఇతర అధ్యాపకుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భౌతిక శాస్త్ర విభాగాధిపతి కోమల లక్ష్మి మాట్లాడారు. 9,10, ఇంటర్ విద్యార్థులకు ఈనెల 16 నుంచి 31 వరకూ ఈ శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రతి రోజూ ఉదయం 8.30 గంటల నుంచి 11:30 గంటల వరకూ ఈ శిక్షణ ఉంటుందన్నారు. ప్రతిరోజు భౌతిక శాస్త్రానికి చెందిన మౌలిక అంశాలపై అవగాహన కల్పించేందుకు 20 ప్రయోగాలను రూపొందించామన్నారు. వాటికి సంబంధించిన మ్యాన్యువల్స్ అందించి ప్రయోగాలను నేర్పిస్తామన్నారు. తద్వారా విద్యార్థులకు భౌతిక శాస్త్రంపై భయం తగ్గి జిజ్ఞాస పెరుగుతుందన్నారు. 50 మంది విద్యార్థులకు మాత్రమే ఈ శిక్షణ ఇస్తామన్నారు. కోర్సు, ఫీజు వివరాల కోసం కళాశాల భౌతిక శాస్త్ర వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు. ఏవైనా సందేహాలుంటే కళాశాల భౌతిశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఈసుబ్ భాషా(9705964213), దుర్గాలక్ష్మి (9491419667) లను సంప్రదించాలని తెలిపారు.

సమర్థవంతంగా విధుల నిర్వహణ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో పోలింగ్ సిబ్బంది పోలింగ్ ప్రక్రియపై సంపూర్ణ అవగాహన చేసుకుని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ పిలుపునిచ్చారు. గురువారం కాకినాడ రూరల్ నియోజకవర్గం రాయుడుపాలెం ఎపిఎస్‌పి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఒపిఒల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఒపిఒ, ఇతర పోలింగ్ సిబ్బంది పోలింగ్ ప్రక్రియను ఎంతవరకు అవగాహన చేసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 13న జరిగే పోలింగ్ ప్రక్రియ అంతా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలింగ్ విధులపై ఒపిఒలు ప్రత్యేకంగా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో కాకినాడ రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఇట్ల కిషోర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి - అమలాపురం

ప్రలోభాలకు ఆస్కారం లేకుండా ఎన్నికలను నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వెబ్ కాస్టింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, లింగ జాతి భాష అనే బేధం లేకుండా 18 ఏళ్లు నిండిన పౌరులంతా రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం ఓటు హక్కు కల్పించారన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమన్నారు. దేశ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు మాత్రమే ఉందన్నారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రతి పౌరుడూ ప్రజాస్వామిక సంస్కారాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటు వేయాలన్నారు. పౌరులందరూ ఓటు హక్కు ద్వారా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి అభివద్ధికి పట్టం కట్టాలన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛా యుతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించడానికి 991 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

వెబ్‌కాస్టింగ్ వివరాలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

చిత్రీకరించి స్థానిక కలెక్టరేట్‌కు అనుసంధానించి వీక్షించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 563 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటికి అదనంగా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న మరో 428 పోలింగ్ కేంద్రాల్లో కూడా వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తామన్నారు. కలెక్టరేట్ నుండి వీక్షించి పర్యవేక్షిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణ కోసం అదనపు బలగాలను మోహరింపజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, సెక్షన్ సూపరింటెండెంట్ టి.వైద్యనాథ్‌శర్మ, ఎఒ సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'తూర్పు'లో 30 మోడల్ పోలింగ్ కేంద్రాలు

జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని 21 మండలాల్లో 30 మోడల్ పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. మోడల్ పోలింగు కేంద్రాల్లో భాగంగా అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో ఉన్న ప్రతి మండలంలో ఒక మోడల్ పోలింగు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో ఒక్కొక్కటి చొప్పున ప్రత్యేకంగా మహిళల కోసం జిల్లాలో ఏడు మహిళా పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పార్లమెంటు నియోజక వర్గ పరిధిలో ప్రత్యేకంగా రెండు యువజన ఓటరు పోలింగ్ కేంద్రాలను యువజన ఓటర్లు కోసం రాజమండ్రి సిటీ, కొవ్వూరు (ఎస్సి) నియోజక వర్గంలో ఏర్పాటు చేశామని తెలిపారు. అదే విధంగా రాజానగరం, రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో రెండు వికలాంగ ఓటర్ల కోసం కేటాయించామన్నారు. అనపర్తి నియోజక వర్గంలో మోడల్ పోలింగు కేంద్రాలు పిఎస్‌లు 7, 83, 127, 187, మహిళా పోలింగు కేంద్రం 86 పిఎస్ గుర్తించామన్నారు. రాజానగరం అసెంబ్లీ నియోజక వర్గంలో 20, 114, 147 మోడల్ పోలింగు కేంద్రాలు, మహిళా పోలింగు కేంద్రం పిఎస్ 145 , దివ్యాంగుల ఓటర్ల కోసం పిఎస్ 63 కేంద్రాలను కేటాయించామన్నారు. రాజమండ్రి సిటీకి మోడల్ పోలింగు కేంద్రాలు పిఎస్ 100, యువజన ఓటర్లు కోసం పిఎస్ 32, మహిళా పోలింగు కేంద్రం పిఎస్ 105 కేటాయించామన్నారు. రాజమండ్రి రూరల్ మోడల్ పోలింగు కేంద్రాలు పిఎస్ 133 , 186 , 191, మహిళా పోలింగు కేంద్రం పిఎస్ 31, వికలాంగుల కోసం పిఎస్ 236, కొవ్వూరు (ఎస్ సి) మోడల్ పోలింగు కేంద్రాలు పిఎస్‌లు 22 ,74 , 115 , యువజన ఓటర్లు కోసం పిఎస్ 73 , మహిళా పోలింగు కేంద్రం పిఎస్ 149, నిడదవోలు మోడల్ పోలింగు కేంద్రాలు పిఎస్ 33 , 109 , 172 , మహిళా పోలింగు కేంద్రం పిఎస్ 43, గోపాలపురం మోడల్ పోలింగు కేంద్రాలు పిఎస్ 29, 60, 171, 196 మహిళా పోలింగు కేంద్రం పిఎస్ 238 కేటాయించామన్నారు.

పద్మశాలీల సమస్యలను పరిష్కరిస్తా...

వైసిపి ఎంపీ అభ్యర్థి సునీల్

ప్రజాశక్తి-కాకినాడ

పద్మశాలీల సమస్యల పరిష్కారానికి వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని కాకినాడ పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ అన్నారు. కాకినాడ అర్బన్‌లో గురువారం జరిగిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో కాకినాడ సిటీ ఎంఎల్ఎ అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డితో కలిసి సునీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాగరికతకు పెట్టింది పేరు పద్మశాలీలన్నారు. పద్మశాలీల వల్లనే సమాజం గౌరవంగా బతుకుతున్నదన్నారు. పద్మశాలీల సామాజిక వర్గం అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. కళ్యాణమండపం, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నిధుల కేటాయింపునకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చేనేత కార్మికులకు యథావిధిగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. ప్రధానంగా బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను తీసుకొచ్చామన్నారు. మరోసారి వైసిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు

సమావేశంలో మాట్లాడుతున్న చలమలశెట్టి సునీల్

చేస్తామన్నారు. పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కాళ్లపై వాళ్లే నిలబడేలా వైసిపి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. మరోసారి వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు చేనేత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిపై వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుంది

జనసేన అభ్యర్థి పంతం నానాజీ

ప్రజాశక్తి -కరప, కాకినాడ రూరల్

కూటమి పట్ల ప్రజల ఆదరణ చూస్తుంటే వైసిపిపై వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుందని, జగన్‌కు ఓటమి తప్పదని జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. బుధవారం కాకినాడ రూరల్ పి.వెంకటాపురం గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. సర్పంచ్ పెంకె సోమేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు పూలమాలలు, గజమాలతో నానాజీకి స్వాగతం పలికారు. రోడ్ షోతో పాటు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డిఎ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకంతో ఉన్నారన్నారు. వైసిపికి కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యిందన్నారు. రాష్ట్ర విభజనలో జరిగిన నష్టం కన్నా జగన్ పాలించిన ఈ ఐదేళ్లలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగిందన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి బుద్ధి

జనసేన పార్టీలో చేరిన వారితో పంతం నానాజీ

చెప్పాలంటే గాజుగ్లాసు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

జూనియర్ చంద్రబాబు పవన్ కళ్యాణ్ ల ప్రచారం

జూనియర్ చంద్రబాబు, జూనియర్ పవన్‌కళ్యాణ్ గురువారం జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీని కలిశారు. అనంతరం నియోజకవర్గం అంతా తిరిగి గాజు గ్లాస్ గుర్తుకు ఓట్లు వేయాలని కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేశారు.

జనసేనలో పలువురు వాలంటీర్ల చేరిక

కాకినాడ రూరల్ తిమ్మాపురం గ్రామానికి చెందిన సీనియర్ వైసిపి నాయకుడు కొండపల్లి పుత్రరావు గురువారం జనసేన తీర్థం తీసుకున్నారు. జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీ ఆధ్వర్యంలో ఆయన పార్టీలో చేరారు. 49వ డివిజన్ జనసేన పార్టీ నాయకుడు పాలిక రమణ, వీరభద్రం ఆధ్వర్యంలో కొత్త గైగోలపాడు ప్రాంతానికి చెందిన వైసిపి వాలంటీర్లు పాలిక రమేష్, తన సతీమణి వాలంటీర్ దుర్గా, 250 మంది జనసేనలో చేరారు.